ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




శుక్రవారం 18-07 -2025
సంపుటి: 27 సంచిక: 104
Friday 18 -07- 2025
Vol.No 27 Issue No .104
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.4.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in

## ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

- పసలేని వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు
- అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ



హైదరాబాద్,జూలై17 : హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి మిగతా2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసు

- కేంద్ర మంత్రి బండికి సిట్ నోటీసులు



హైదరాబాద్,జూలై17:ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల 24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మిగతా2లో..

# కెసిఆర్ కుటుంబం కడుపు నిండా విషమే

- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహా సిఎంతో మాట్లాడుతా కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలు కాదు..
- ప్రణాళికతో రావాలి అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,జూలై17 : కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి? హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు.

ఆయన మరణంపై పూర్తిని వేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు–న్నాం. అవసర మైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికి సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్య మన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు మిగతా2లో..

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు



- గత ప్రభుత్వం డబుల్ ఇళ్లతో మోసం
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మంత్రి వివేక్

మెదక్,జూలై17 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం మెదక్ లో ఇందిరా మహిళాశక్తి సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి విడత నిదిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని.. వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలకు పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన అందరికీ సర్కార్ పథకాలు ఇస్తున్నామని.. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. మిగతా2లో..

## కోహెడ మండలం మంత్రి పొన్నం ప్రభాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 17 (విజన్ ఆంధ్ర): హుస్నాబాద్ నియోజకవర్గంలో కోహెడ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారి జ్ఞాపకార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం & ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ ,ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య , దివ్యా దేవరాజన్ సేర్ప్ సీఈవో, దాన కిషోర్ ,కలెక్టర్లుహైమావతి ,పమేలా సత్పతి స్నేహ శబరిష్ , ఇతర అధికారులుపొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు ఈరోజు కోహెడ మండలం లోని 38 గ్రామైక్య సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ ఇక నుండి పెళ్ళిళ్ళు, శుభకార్యాలకు సింగిల్ మిగతా2లో..

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌర విద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టులకు అసవరమైన భూ సేకరణకు మద్దతు
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్,జూలై17 : పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు– చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ–, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను మిగతా2లో..

## కూటమిపై బురదజల్లడమే జగన్ పని

- గతంలో చేసిన అకృత్యాలను మరచి విమర్శలు
- జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



విజయవాడ,జూలై17 : కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని జగన్ చూస్తున్నారు అని హోం మంత్రి వంగలపూడి మిగతా2లో..

## హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు

- ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు
- రాయలసీమకు నీరివ్వడమే మా లక్ష్యం
- సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని
- ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా
- గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు
- మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల చేసిన సిఎం చంద్రబాబు



కర్నూలు,జూలై17 : రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 మిగతా2లో..

# ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సీఎం భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడినదానికి ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడతాము పాల్గొండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బేసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరో సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బీఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

# కెసిఆర్ కుటుంబం కడుపు నిండా విషమే

సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు.

ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్లే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, హెచ్ఎండీఏ ఎన్నో కేసులలో విచారణ జరుగుతుంది. ఫోన్ ట్యాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లడమే. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాహారమైనా విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, క్యాంటీన్లు ఇస్తున్నామని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో బీజేపీ ఎంపీలు కృషి చేయాలని అన్నారు మంత్రి వివేక్. హామీల అమలుపై ప్రతి నెల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలనలో ప్రజల సమస్యలకోసం కంకణ బద్ధులై పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయని. 60 వేల కోట్ల అప్పులు రాష్ట్రాన్ని ఏనిమిది లక్షల కోట్లకు టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని అన్నారు. ఖజానా మొత్తం ఖాళీ అయిందని.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసిందని మంత్రి వివేక్ అన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ నియోజకవర్గంలో 9 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు

మంత్రి వివేక్. ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయని.. ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలని గరీబీ హటావో స్కీం తీసుకొచ్చారని.. బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిరఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కాగా.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

# కోహెడ మండలం మంత్రి పొన్నం ప్రభాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమం.స్టీల్ బ్యాంక్ లో టిఫిన్ ప్లేట్స్ ,లంచ్ ప్లేట్స్ ,వాటర్ టీ గ్లాస్ లు , కప్స్ డిష్ లు ,బకెట్లు , చెంచాలు ,వంటలకు అవసరమైన గిన్నెలు తదితర వస్తువులు.గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారు మానవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదుగా వస్తాయి.నాకు రాజ్ భవన్ లో పొన్నం ప్రభాకర్ గారు భర్తన్ బ్యాంకు గురించి చెప్పినపుడు చాలా నచ్చింది. మహాత్మా గాంధీ గారు చెప్పినట్లు, సంపూర్ణ స్వాతంత్ర్యం – గ్రామ స్వరాజ్యం వచ్చినప్పుడే వస్తుంది.గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే, మనం దేశం ఆరోగ్యంగా ఉంటుంది. నేటికి అత్యధిక జనాభా గ్రామీణప్రాంతాలలోనే నివసి స్తున్నారు. ఈ బర్తన్ బ్యాంకు చిన్న పనే అయిన, అది భవిష్యత్ కి భయాలు వేస్తుంది. దీని ప్రభావం ఆటోమొబైల్, ఐటీ విప్లవం కంటే కూడా గొప్పది.ఎందుకంటే ఇది మన ఆరోగ్యం కోసం చేయబడుతున్న కార్యక్రమం.

ప్లాస్టిక్ ఉంటే, మన పరిసరాలు పచ్చదనంగా ఉండదు నేను ప్రతి మహిళకి చెప్పేది ఏంటి అంటే మీరు నాయకురాలు అవ్వండి. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అంటే కేవలం ఒక చిన్న గ్రూప్ కాదు, అధిక విప్లవం. భారత దేశ మహిళా శక్తి విప్లవం అది. % ఉద్యమం, మహిళా సాధికారత ఉద్యమం % ని ఒక చిన్న సంస్థగా పరిగణించకండి. అది ఒక ఉద్యమం. ఈ కార్యక్రమం తెలంగాణలో ఊపందుకుంటుంది. నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిజిల్లాలోపర్యటించినపుడు అక్కడ మహిళల శక్తి సామర్థ్యాలు చూసాను. మానవ సేవ చేయాలని సంకల్పించినపుడు అదొక ఉద్యమంగా మారుతుంది .మంత్రి గారు పొన్నం ప్రభాకర్ గారికి నా అభినందనలు. ఈ కార్యక్రమం మంచిగా కొనసాగాలని కోరుకుంటున్నాను.మంత్రికొండాసురేఖపర్యావరణ శాఖ మంత్రి గా దానిపై అవగాహన కల్పిస్తున్న రోడ్ల మీద ఎక్కడ చెట్లలేకుండా జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నాంప్లాస్టిక్ ను దూరం పెడితేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్లాస్టిక్ ను దూరం పెట్టేలా మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయం. పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలిప్లాస్టిక్ మనకు ఇబ్బందులు వస్తాయి క్యాన్సర్ తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉండికరోనా తరువాత ఆరోగ్యం మీద చాలా అవగాహన వచ్చిందిఒకే సారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టరుమన కంటే ముందు తరం వారు చాలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నారు.. వారి చాలా ఆరోగ్యంగా ఉన్నారు..గతంలో మన బంధువులు ఎవరైనా ఇంటికి వస్తె కాళ్ళు కడుక్కోమని చెప్పేవారు మంచి పద్ధతులు ఉండేవి.. పాత తరం పద్ధతులు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చింది.ప్లాస్టిక్ వందల సంవత్సరాలు




భూమిలో కలిసిపోవు. భూమి ,నీటి కాలుష్యాన్ని చేస్తాయి.. మురుగు నీరు వెళ్లకుండాఅడ్డుపడుతుంటాయి..మహిళలు ఎవరి వంటింటికి పరిమితం కావడం లేదుప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఎన్నో పథకాలు వచ్చాయి.ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు ఇలా ఎన్నో మహిళలకు పథకాలు వచ్చాయిఫ్రీ బస్సు వల్ల దేవాదాయ శాఖ ఆదాయం 170 కోట్లకు చేరింది హెల్త్ ఇబ్బంది అయిన హైదరాబాద్ వరకు వచ్చి మహిళలు రాగలుగుతున్నారు చికిత్స పొందుతున్నారు.మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం..మహిళా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.. మీ ఆకలి తన ఆకలి అనుకొని సేవ చేసే వ్యక్తి పొన్నం ప్రభాకర్. .వారి నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు . మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేయటం దూర దృష్టితో ఆలోచించిన వ్యక్తి నియోజకవర్గ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇది వేల కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుంది.ఇక నుండి ప్లాస్టిక్ మేము ముట్టుకోము అని మహిళలకు ప్రమాణం చేయాలి.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను మన జీవితంలో నుండి దూరం చేయాలిమంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి స్వాగతం హుస్నాబాద్ నియోజకవర్గం గ్రామీణప్రాంతనియోజకవర్గం..ఇక్కడ 160 గ్రామాలు ఉన్నాయి.. అన్ని గ్రామాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం..270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. అందులో 500,400,300 కిట్స్ ఉన్నాయిజీవితంలో రాజ్ భవన్ లో అందరూ పోటీలు కార్యక్రమంలో భోజన సమయంలో ప్లాస్టిక్ రహిత కార్యక్రమం వారు చేశారు.ఎమ్మెల్యే గా గెలిచే నాటికి ఈ జిల్లా ఆదర్శంగా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.నా నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాం.340 హోటల్ లలో 3400 స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశాం.74 వేల రైస్ ప్లేట్స్ ఈ నియోజకవర్గంలో సప్లై చేస్తున్నాం..నియోజకవర్గం ప్లాస్టిక్ రహితంగా ఉండాలని అధికారులను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధించేలా స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాంప్లాస్టిక్ దూరం పెడితే మీరు అనారోగ్యాలను దూరం పెట్టినట్లే.హుస్నాబాద్ గ్రామీణ ప్రాంతంలో ఉన్ననియోజకవర్గం.. పూర్తిగా వ్యవసాయ నియోజకవర్గం.హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ఈ సంవత్సరం నుండి ప్రారంభమైంది240 సీట్లు ఈ కాలేజీకి వచ్చాయి.. మెడికల్ సంవత్సరం తరగతులు ప్రారంభం అవుతున్నాయి.గవర్నర్ గారు రాజా కుటుంబం నుండి వచ్చిన అలా ప్రవర్తించారుఎక్కడికెళ్లినా హుస్నాబాద్ గురించి ఆలోచిస్తుంటా.. హుస్నాబాద్ అభివృద్ధి జరగాలని ఉజ్జయిని మహంకాళి దగ్గర వేడుకున్న నన్ను ఆశీర్వదించి గెలిపించిన మీకు అండగా ఉంటా.. మట్టి పత్రాలు ప్రోత్సహించే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం..జీవీల ట్యాంక్ బండ్ వద్ద కుల వృత్తుల ప్రదర్శన చేపట్టాంప్లాస్టిక్ వాడటం మంచిది కాదు అని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చూపించాలి.బర్తన్ బ్యాంకు కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారు మానవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదుగా వస్తాయి.నాకు రాజ్ భవన్ లో పొన్నం ప్రభాకర్ గారు భర్తన్ బ్యాంకు గురించి చెప్పినపుడు చాలా నచ్చింది. మహాత్మా గాంధీ గారు చెప్పినట్లు, సంపూర్ణ స్వాతంత్ర్యం – గ్రామ స్వరాజ్యం వచ్చినప్పుడే వస్తుంది.గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే, మనం దేశం ఆరోగ్యంగా ఉంటుంది. నేటికి అత్యధిక జనాభా గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. ఈ బర్తన్ బ్యాంకు చిన్న పనే అయిన, అది భవిష్యత్ కి భయాలు వేస్తుంది.దీని ప్రభావం ఆటోమొబైల్, ఐటీ విప్లవం కంటే కూడా గొప్పది.ఎందుకంటే ఇది మన ఆరోగ్యంకోసంచేయబడుతున్న కార్యక్రమం. ప్లాస్టిక్ ఉంటే, మన పరిసరాలు పచ్చదనంగా ఉండదు నేను ప్రతి మహిళకి చెప్పేది ఏంటి అంటే మీరు నాయకురాలు అవ్వండి. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అంటే కేవలం ఒక చిన్న గ్రూప్ కాదు, అధిక విప్లవం. భారత దేశ మహిళా శక్తి విప్లవం అది. %+% ఉద్యమం, మహిళా సాధికారత ఉద్యమం %+% ని ఒక చిన్న సంస్థగా పరిగణించకండి. అది ఒక ఉద్యమం. ఈ కార్యక్రమం తెలంగాణలోఊపందుకుంటుంది. నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో పర్యటించినపుడు అక్కడ మహిళల శక్తి సామర్థ్యాలు చూసాను. మానవ సేవ చేయాలని సంకల్పించినపుడు అదొక ఉద్యమంగా మారుతుంది మంత్రి గారు పొన్నం ప్రభాకర్ గారికి నా అభినందనలు. ఈ కార్యక్రమం మంచిగా కొనసాగాలనికోరుకుంటున్నాను.

# పునరుత్పాదక ఇంధనాలపై సహకారం


అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాల అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ+-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు–గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ను కలిసిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు



కాప్రా/జులై 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి): నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కమిటీ సభ్యుల బృందం గురువారం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. క్రైస్తవుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా దీపక్ జాన్ క్రైస్తవ సంఘ నాయకులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందేలా ఎన్నిసి క్షేత్రస్థాయిలో ప్రచారంలోకి తీసుకెళ్లాలన్నారు. అందుకు ఎన్సిసి నాయకులు సమ్మతించారు. దీపక్ జాన్ను కలిసిన వారిలో ఎన్సిసి తెలంగాణ ప్రెసిడెంట్ మద్దెల సంజయ్ ఆనంద్, జనరల్ సెక్రటరీ బక్క ఏలియా, ఉమెన్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ సిస్టర్ రెబెకా, ఎన్సిసి స్టేట్ ప్యాట్రన్ ఇమ్మానుయేల్ తదితరులున్నారు.

# హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు



లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ బదిలీపాటు– రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు– కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే దైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్‌ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు– నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు నమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమేట్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమలో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో బదిలీపాటు– ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ రోడ్లు అధ్వానంగా మారాయి. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు–కుంటు–న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీన్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 21 దేవాలయాల్లో అన్నప్రసాదం ప్రారంభించాం అని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ఫేజ్–1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నీరు విడుదల చేశారు. జలహారతి ఇచ్చి నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్‌లో రెండు మోటార్లను ఆన్ చేశారు. నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. 12 ఏళ్ల తర్వాత సీమకు 40 టీఎంసీల నీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా జలవనరులశాఖ ఏర్పాటు– చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సీఎం తిలకించారు. ప్రాజెక్టు అలైన్ మెంట్, ఆయకట్టు–, కృష్ణా రివర్ బేసిన్ మ్యాప్‌లను పరిశీలించారు. పంపింగ్ స్టేషన్ వ్యూపాయింట్ నుంచి నీటి విడుదలను వీక్షించారు. నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని ఈ సందర్భంగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది మా పార్టీయే. మీ వైపు ఎంతమంది మారినా.. మా వైపు ఒకే నాయకుడు ఉన్నారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని పయ్యావుల కేశవ్ విమర్శించారు.

# కూటమిపై బురద జల్లడమే జగన్ పని

ఈ మేరకు కృష్ణా జిల్లాలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేసింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పర్యటనలను అడ్డుకున్నది మీరు కదా?.. నా మీద ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు. అవినీతి, అరాచకానికి మీరు విత్తనం వేశారు.. వివేకా హత్యతో ఆ విత్తనం పెరిగింది.. సినిమా డైలాగు బ్యానర్ లో వేస్తే తప్పుకాదు అంటున్నారు.. మరి, గతంలో పట్టాభి బోస్ డీకే అంటే ఎందుకు అరెస్ట్ చేశారు అని ప్రశ్నించారు. మా కార్యకర్తలకు పునకాలు వచ్చాయి.. అందుకే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని అన్నారు.. బోస్ డీకే కూడా సినిమా డైలాగ్ కదా?.. రప్పా రప్పా అంటూ నరుకూతామంటే కేసులు పెట్టరా అని మంత్రి అనిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మా వాళ్ళు నా మాట వినరు అంటూ జెదిరిస్తున్నారా అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పేర్ని నాని నోటికి వచ్చినట్టు– మాట్లాడుతున్నారు.. కుటుంబ సభ్యులను కూడా విమర్శిస్తున్నారు.. చీకటిలో వేసెయ్యాలా.. చంద్రబాబు ఇంకా ఎంతకాలం బతుకుతాడు అంటున్నారు.. వైసీపీ వాళ్లు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏం మాట్లాడినా చెల్లుబాటు– అవుతుందని అనుకుంటే ఎలా?.. గత ప్రభుత్వంలో పెట్టిన కేసులపై.. ఇప్పుడు నమోదు అవుతున్న కేసులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని జగన్ అంటున్నారు.. ఆయన ప్రశాంతి రెడ్డిని ఎలాంటి మాటలు అన్నారో గమనించారా అని అన్నారు. ప్రసన్న వ్యాఖ్యలను కోర్టు కూడా తప్పుబట్టింది.. సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి మాట్లాడిన వ్యక్తి జగన్.. ఆయన నుంచి మంచిని ఆశించడం సరికాదు అని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేసారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శుక్రవారం 18-07-2025


# సంపాదకీయం

## హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష!

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్ల అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్ల అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్ల కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తున్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్ల పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జగన్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డ మీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

## యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి


**- లింగాపూర్ మోడల్ స్కూల్లో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం ఉత్సవాలు..**
**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.సదానందం.**

గోదావరిఖని జులై-17 (విజన్ ఆంధ్ర): నైపుణ్యం లేకాపోతే శూన్యం. విజయం కోసం యువత వినూత్నమైన , వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.సదానందం అన్నారు. అంతర్గాం మండలంలోని లింగాపూర్ మోడల్ స్కూల్లో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం ఉత్సవంగా జరిగింది. డ్రాయింగ్ పోటీలు ర్యాలీ తదితర కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్




పి.సదానందం మాట్లాడుతూ...యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటస్వామి, రాజ్ కుమార్, ఒకేషనల్ టీచర్ సౌజన్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రతపై అవగాహన పెంపునకు "అన్న స్వరాజ్" పత్రిక



నల్గొండ, జులై 17,(విజన్ ఆహార భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతోపాటు, భారత ఆహార సంస్థ (FCI) సేవలను సామాన్య ప్రజల చెంతకు చేర్చడమే లక్ష్యంగా "అన్న స్వరాజ్" పత్రికను జిల్లా అధికారులకు అందజేశారు. నల్గొండలోని కలెక్టరేట్‌లో భారత ఆహార సంస్థ, నల్గొండ డివిజనల్ కార్యాలయం తరఫున ఏజీఎం (క్యూసీ) శ్రీ రాఘవేంద్ర సింగ్ ఈ పత్రికను నల్గొండ అదనపు కలెక్టర్ (సివిల్ సప్లైస్) శ్రీ జె. శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఏజీఎం (క్యూసీ) శ్రీ రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ, "అన్న స్వరాజ్" పత్రిక ద్వారా గత ఆరు దశాబ్దాలుగా ఎఫ్‌సీఐ దేశ ప్రజలకు అందించిన సేవలను, ముఖ్యంగా కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో సంస్థ ఉద్యోగులు చేసిన విశేష సేవలను ప్రజల దృష్టికి తీసుకురావడం చాలా అవసరమన్నారు. ఈ పత్రిక ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహనను పెంపొందించడమే కాకుండా, పోషకాహారంపై దృష్టి సారించేందుకు కూడా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. నల్గొండ అదనపు కలెక్టర్ శ్రీ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ పత్రిక ద్వారా ప్రభుత్వ ఆహార పంపిణీ విధానాలు, పౌష్టిక ధాన్యాల ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంచవచ్చని అభిప్రాయపడ్డారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాల డీలర్లకు, పౌర సరఫరాల శాఖ సిబ్బందికి, సంబంధిత అధికారులకు ఈ పత్రికను పంపిణీ చేసి విస్తృతంగా అవగాహన కల్పిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ హరీష్, భారత ఆహార సంస్థ మేనేజర్ ఆదిమల్ల శంకర్, సంస్థ ప్రజా సంబంధాల విభాగం ఇన్‌చార్జ్ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది**
**ఆత్మకూరు%డ%దామర మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 17 ( విజన్ ఆంధ్ర ): గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్లో ఆత్మకూరు%డ%దామెర మండలాల పరిధిలోని గ్రామాలలో పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకుముందు రేషన్ డీలర్లు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆత్మకూరు మండలానికి చెందిన 428 మంది లబ్ధిదారులకు, అలాగే దామెర మండలానికి చెందిన 518 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల కోసం పదేళ్లపాటు నిరీక్షణ చేశారని, రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరమయ్యాయి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతుందన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకే తలమానికం

**- కె.యూ ఐక్య కార్యాచరణ సమితి**

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 17 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల కాకతీయ యూనివర్సిటీలో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకే తలమానికం అని కె.యూ ఐక్య కార్యాచరణ సమితి నాయకులు అన్నారు. గురువారం దూరవిద్య కేంద్రంలోని జాఫర్ నిజాం సెమినార్ హాల్ లో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరిశోధక విద్యార్థి నాయకులు మహమ్మద్ పాషా అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు హాజరై అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకువస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకి అనుకుని ఉన్న ప్రస్తుతం ఖాళీ చేసిన సి.ఆర్.పి.ఫ్ క్యాంప్ కార్యాలయం 9 ఎకరాల విస్తీర్ణంలో అదే విధంగా దాని పక్కన యూనివర్సిటీ అనుమతి లేకుండా 3 ఎకరాల్లో నిర్మించిన శుభం గార్డెన్ ను తీసివేసి మొత్తం 12 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తే అది యూనివర్సిటీకే తలమానికం అవుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల వల్ల పేద మధ్య తరగతి పిల్లలకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు విద్య అందుతుందని దాని ద్వారా పూలే అంబేద్కర్ ఆశయాలను మనం నెరవేర్చిన వాళ్ళం అవుతామని అన్నారు. గత 9యేండ్ల పాలనలో యూనివర్సిటీలో టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగాలు నింపకుండా యూనివర్సిటీలకు నిధులు ఇవ్వకుండా యూనివర్సిటీలను మరియు ఉన్నత విద్యను భ్రష్టు పట్టించిందే బి.ఆర్.యస్ ప్రభుత్వమని ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించవద్దని అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు. వారి తొమ్మిదేళ్ల బి.ఆర్.యస్ ప్రభుత్వంలో యూనివర్సిటీలో శుభం గార్డెన్ నిర్మిస్తే దానిని బి.ఆర్.యస్ పార్టీ మరియు వారి అనుబంధ విద్యార్థి సంఘం ఎందుకు అడ్డుకోలేదని ఇప్పుడు పాఠశాల నిర్మిస్తాము అంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఒకసారి వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకోవచ్చి ప్రభుత్వ యూనివర్సిటీ నాశనం చేసిందే బి.ఆర్.యస్ ప్రభుత్వమని దాని అనుబంధ విద్యార్థి సంఘం మరియు మరి కొన్ని విద్యార్థి సంఘాలను రెచ్చగొట్టి దీనిని అడ్డుకోవాలని చూస్తున్నారని వారి ఆటలు సాగవని ఇది యూనివర్సిటీకి ఆనుకొని ఉన్న ప్రస్తుతం ఖాళీ చేసిన సి.ఆర్.పి.ఫ్ క్యాంపు ఆవరణలో నిర్మించి తీరుతామని దీనికి సబ్బండ వర్గాల ప్రజల విద్యార్థి సంఘాల మద్దతు ఉన్నదని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు అందరు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఓర్సు రాజేందర్ (కూడా) డా.రాజు నాయక్,వినోద్ లోక్ నాయక్(గిరిజన శక్తి) మట్టెడ కుమార్ (కుర్సు) దొగ్గేలా తిరుపతి (డి.వై.ఫ్.ఐ) బొట్ల మనోహర్ (బి.యస్.ఫ్) మాలోతు వెంకట్ నాయక్,రమేష్ నాయక్ (టి.టి.ఎస్.ఎఫ్) కేతపాక ప్రసాద్(ఎమ్.వి.వి) కన్నం సునీల్ (టి.యస్.ఫ్) బొస్క నాగరాజు (పి.సి.యస్.ఫ్) మాసాని ప్రదీప్ (ఎస్.ఎస్.బి.ఎమ్) కర్నే గణేష్ (బి.సి విద్యార్థి సంఘం) వంశీ కృష్ణ (పి.డి.యస్.యూ) అలువాల కార్తిక్,బండిగా రాకేశ్ (యూత్ కాంగ్రెస్) సొరం రాహుల్ (ఎన్.ఎస్.యూ.ఐ) విద్యార్థులు బాషిపాక తరుణ్ కడదారపు నవీన్ రవితేజ సందీప్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పారదర్శకత ముఖ్యం: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, జూలై 17,(విజన్ ఆంధ్ర): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎటువంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. గ్రౌండింగ్ దశ నుంచి ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని ఆమె ఆదేశించారు. గురువారం నల్గొండ జిల్లాలోని దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేలా చూడాలని, నిర్మాణం పూర్తయిన వారికి నిబంధనల మేరకు వివిధ దశలలో చెల్లింపులు చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి విమర్శలకు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని ఆమె నొక్కి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లులు చెల్లింపు జరుగుతుందని, ఈ



విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పత్యా నాయక్, తహసిల్దార్ జావహర్ లాల్, ఎంపీడీవో, గృహ నిర్మాణ ఏఏలు తదితరులు పాల్గొన్నారు.

## జీవితం యుద్ధం.. అక్షరం ఆయుధం..

**తెలంగాణ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం**
**కవి పొన్నాల బాలయ్యకు గౌరవం**

సిద్దిపేట , జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర )జులై 17 : జీవితమే యుద్ధంగా అక్షరమే ఆయుధంగా ప్రజ్వలిస్తున్న ప్రముఖ కవి , రచయిత పొన్నాల బాలయ్యకు తెలంగాణ యూనివర్సిటీ డాక్టరేటుకు ఎంపిక చేసింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని తెలంగాణ యూనివర్సిటీ ఆవరణలో జరిగిన స్నాతకోత్సవంలో బుధవారం సాయంత్రం పొందారు. హిందీ మరియు తెలుగు దళిత కవిత్వంలో వ్యక్తీకరణ శిల్పం అంశంపై చేసిన ఆయన చేసిన పరిశోధనకు గాను తెలంగాణ యూనివర్సిటీ ఆయనను డాక్టరేట్ కు ఎంపిక చేసింది. రెండు దశాబ్దాల నుంచి ఆయన సాహిత్య సేద్యం చేస్తున్నారు. పీడనలపై అక్షరాలను అద్భుతంగా సంధిస్తున్నారు. తెలంగాణ మాండ లికంలో ఆయన కృషి విశేషం. మట్టి మనుషుల బతుకు చిత్రాలను హత్తుకపోయేలా ఆవిష్కరిస్తున్నారు. సిద్దిపేట జిల్లా ఆరేపల్లి గ్రామానికి చెందిన బాలయ్య ఎం ఏ తెలుగు , ఎం ఏ హిందీ పట్టాలు పొందారు. సిద్దిపేట మండలం లింగారెడ్డి పల్లి హైస్కూల్ లో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నకవి , రచయిత పొన్నాల బాలయ్య కవనం నుంచి ఎంగిలి వారంగా , పో ఇగ పొత్తు కలవదు , దండెడ , మోయ తుమ్మెద కవితా సంకలనాలు వెలువడ్డాయి. 'లంద' నవలను ఆయన రాశారు. 2010 లో ఇద్దరూ మిత్రులతో కలిసి తెలంగాణ ఉద్యమ కవిత్వం పుస్తకాన్ని



వెలువరించారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డును , ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు , తెలంగాణ ఆత్మ బంధు పురస్కారాన్ని , పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కారం , డాక్టర్ సి .నారాయణ రెడ్డి పురస్కారం తెలంగాణ సాహిత్య అకాడమీ పురస్కారాలను ఆయన పొందారు. తెలంగాణ యూనివర్సిటీ, నాగార్జున యూనివర్సిటీ ఎంగిలివారంగా కవితను పాఠ్యాంశంలో చేర్చారు. ఆయన రచనలు హిందీ , కన్నడ ,ఇంగ్లీష్ భాషల్లో అనువదింపబడ్డాయి. పొన్నాలకు అభినందనలు వెల్లువపొన్నల బాలయ్య డాక్టర్ పొందడం పట్ల తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రథమ చైర్మన్ డాక్టర్ నందిని సిద్దారెడ్డి , ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , తెలంగాణ రచయితల సంఘం సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులు తోట అశోక్ ,ప్రధాన కార్యదర్శి గంభీరావుపేట యాదగిరి , మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కల్వకుంట రంగాచారి , ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి , కవులు, రచయితలు కొమరవెల్లి అంజయ్య , తైదల అంజయ్య , అలాజ్ పూర్ కిషన్ , శ్రీనివాస్, పప్పుల రాజిరెడ్డి , నందిని భగవాన్ రెడ్డి అభినందనలు ప్రకటించారు.

## 29వ ఆవిర్భావ దినోత్సవానికి తరలిరండి

**-ఏఐవై హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు పిలుపు**




హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 17 ( విజన్ ఆంధ్ర ): ఆగస్టు 3న హైదరాబాద్ బాగిలింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ( ఏ ఐ వై హెచ్ పి ఎస్ ) 29వ ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయి సాయిలు పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు ఎరుకల ఈ సమావేశంలో మాట్లాడారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు వందలాది ఎరుకల బిడ్డలు తరలిరావాలని, భూమిపై పుట్టిన మొట్టమొదటి ఆదివాసీ బిడ్డలమని, భూమిపుత్రులమని పేర్కొంటూ ఇప్పుడు మనం ఈ యొక్కవేడుకను విజయవంతం చేయాలని కోరుతున్నాము. రాష్ట్రంలో ఉన్న మూడు లక్షల పైగా ఉన్న ఆదివాసులు ఎరుకల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి ఎరుకల హక్కుల సాధించుకోవడం కోసం ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసుకుందామని కోరుతూ, ఈ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి ఎరుకల సోదరులు సోదరమణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా ప్రచారకరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దేవరాయ సాయిలు ఎరుకల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పులి చేరి నరేందర్ ఎరుకల వరంగల్ జిల్లా కన్వీనర్ , పల్ల కొండ సాంబమూర్తి హనుమకొండ జిల్లా నాయకులు , కూరాకుల సమ్మయ్య, లోకిని లెనిన్ , సురేష్ , మానుపాటి సదయ్య, కేతిరి రమేష్, సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరుకున్న భూ నిర్వాసితుల రిలే దీక్షలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 17,(విజన్ ఆంధ్ర): న్యాయమైన పరిహారం అందివ్వాలని కోరుతూ మక్తల్, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు నేటికీ మూడవ రోజుకు చేరుకున్నాయి. భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా అధ్యక్షులు మచ్చేందర్ ప్రారంభించారు. రైతుల నుండి బలవంతంగా భూసేకరణ ఆపాలని న్యాయమైనా పరిహారం అందించిన తర్వాతనే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యాయమైనా పరిహారం అందివ్వకుండా బలవంతంతో, ప్రలోభాలతో,మోసాలతో భూమిని సేకరిస్తామంటే కుదరదన్నారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ పాల్గొని ప్రసంగించారు. మన ప్రాంతానికి నీళ్లు అందించడానికి నిర్మిస్తున్న ప్రాజెక్టు కోసం తమ భూమిని సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులను సంపూర్ణంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మూడవ రోజుకు చేరుకున్న దీక్షలలో ఎడివెల్లి గ్రామానికి చెందిన రైతులు ఈ రీలే



దీక్షల లో ఎడివెల్లి గ్రామస్తులు ఎస్ నర్సిములు,చింతల అంజప్ప,బంగారు అంజప్ప, మేకలి కిస్టప్ప, ఈడిగి రాజుకుమార్ గౌడ్,కావాలి లింగన్నచాకలి రాములు, చింతలి హన్మంతు,కుర్వ నర్సిములు,కావాలి చిన్న అంజప్ప కావాలి కిస్టప్ప,కుర్వ వన్నప్ప,కావాలి అంబన్న, మాధారం చిన్న కిష్టయ్య, మాధారం పెద్దకిష్టయ్య, కుర్వ రామయ్య,యల్లపోళ్ల అంజప్ప,యల్లపోళ్ల నర్సిములు,కావాలి రాజు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘము నూతన కమిటీ ఎన్నిక

**- నూతన అధ్యక్షుడు గా సింగిరాల శ్రీనివాస్**



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జులై 17: సిద్దిపేట జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘము నూతన జిల్లా అధ్యక్షులుగా సింగిరాల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగిందని నాయి బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఏర్పాటుచేశారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ గత13 నెలలుగా అధ్యక్షుడు గా కొనసాగిన కొత్వాల్ నరేందర్ నితొలగిస్తున్నామని తెలిపారు. 13 గడుస్తున్నా ఇప్పటి వరకు సంఘంలో ఎలాంటి కార్యక్రమలు చేయకపోగా, ఇంత వరకు సంఘంబాడీనినియమిచలేదని తెలిపారు. మాకు పని చేసే వ్యక్తి కావాలనీ, అందుకే నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నుకున్నామని తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్వుల స్వామినిని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాలిగా విద్యాకర్, గౌరవ సలహాదారు సింగిరాల కనకయ్య, వివిధ మండలాల నాయకులు శ్రీరామ్, స్వామి, శ్రీనివాస్, యాదగిరి, బాలరాజ్, తిరుపతి, అనిల్, సుదర్శన్, నర్సింలు, రమేష్, రాజ్ కుమార్, ధనుంజయ్ వెంకట్, శ్రీకాంత్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 17,(విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు కోస్గి బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కోస్గి పోలీసు కానిస్టేబుల్ అంబయ్య గౌడ్ తెలిపారు. కోస్గి బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని,బస్టాండ్‌లో ప్రయాణికుల మాటున కొంత మంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని,తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## కలెక్టర్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 17 ( విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్టీల్ బ్యాంక్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వెళుతూ కలెక్టర్ కార్యాలయంలో స్వల్పకాల విడిది కోసం ఆగిన గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారు. స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి గారు, కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధ గారు, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ గార్లు తదితరులు.

## షాద్నగర్ డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవార్డులు


**ప్రపంచ జనాభా దినోత్సవం అవార్డులు అందచేసిన డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ**




రంగారెడ్డి బ్యూరో, జూలై 17(విజన్ ఆంధ్ర): ఈరోజు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలలో, షాద్నగర్ డివిజన్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారి వారి యొక్క విధులలో రెగ్యులర్గా పనిచేస్తూ, వారికి కేటాయించిన టార్గెట్ ను వారు సాధించి, మంచి గా పనిచేసిన ఒక్కొక్క క్యాడర్లో ఒక్కరికి ఎన్నిక చేసి వారికి ఉత్తమ అవార్డుల అందజేశారు. షాద్నగర్ డివిజన్లో ఉత్తమ వార్డులు అందుకున్న వైద్యాధికారి డాక్టర్ నికిత కేశంపేట పి. హెచ్ సి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగేశ్ పి. హెచ్. సి కొత్తూర్., బెస్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ గా జె .శ్రీనివాసులు షాద్నగర్ డివిజన్, బెస్ట్ పి హెచ్ ఎన్ లుదియా కొందుర్గు పి హెచ్ సి, బెస్ట్ హెల్త్ సూపర్వైజర్ గా చంద్రకళ చించోడు పి హెచ్ సి, ఫార్మసిస్టుగా రాజశేఖర్ నందిగామ పి. హెచ్.సి. బెస్ట్ స్టాఫ్ నర్స్ సునీత బూర్గుల పి. హెచ్.సి., బెస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ వెంకట ముని పిహెచ్సి బూర్గుల, బెస్ట్ ఏఎన్ఎం స్వప్న పి.పి యూనిట్ షాద్నగర్ మరియు బెస్ట్ ఆశ రాధిక నందిగామ పి. హెచ్.సి. అవార్డులు అందుకున్నారు.

# నల్లగొండలో స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం!

## రాష్ట్రంలోనే అగ్రస్థానం, ఏర్పాట్లపై అధికారుల దృష్టి




నల్లగొండ, జూలై 17, 2025: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా నల్లగొండ జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు నల్లగొండ జిల్లాలో ఉండటంతో, ఎన్నికల కమిషన్, జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాయి.

స్థానాల వివరాలు, గత ఎన్నికల అనుభవం: ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, నల్లగొండ జిల్లాలో 33 జడ్పీటీసీ స్థానాలు, 33 ఎంపీపీ స్థానాలు, 353 ఎంపీటీసీ స్థానాలు ఖరారయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2019లో చివరిసారిగా పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఈసారి ఎన్నికలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

ఎన్నికల సన్నాహాలు: జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షా సమావేశాలు నిర్వహించినట్లు తెలిసింది. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటర్ల జాబితాల సవరణ, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి శిక్షణ ఇవ్వడం, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు.

"ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాము. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అని జిల్లా ఎన్నికల అధికారి ఒకరు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రతా బలగాలను మోహరించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

రాజకీయ పార్టీల కదలికలు: స్థానిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలు ఇప్పటికే తమ కసరత్తును ప్రారంభించాయి.

ఆశావహులు తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకం అవుతున్నారు. గ్రామ స్థాయిలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

అభ్యర్థుల ఎంపిక, గెలుపు వ్యూహాలపై పార్టీల అధిష్టానాలు దృష్టి సారిస్తున్నాయి.

ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా విడుదలైన వెంటనే నామినేషన్ల స్వీకరణ, ప్రచారం వంటి ప్రక్రియలు వేగవంతం కానున్నాయి. నల్లగొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తాడ్ దాన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద నిలువు దోపిడి !

**- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వాహనదారుల డిమాండ్...**



Transaction Details

| Date & Time | Activity | Unique Transaction ID | Transaction Description | Amount (Rs.)(CR) | Amount (Rs.)(DR) |
|---|---|---|---|---|---|
| [illegible] | | | | | |
| 15-07-2025 20:44:22 | Payment | [illegible] | Payment through Bharat Bill Pay | 500.00 | 0.00 |
| 15-07-2025 10:54:27 | Trip (RRN No / Trip No) | [illegible] | Plaza Name: Taddanpally Toll Plaza- Lane ID:3 | 0.00 | 130.00 |
| 15-07-2025 10:21:04 | Trip (RRN No / Trip No) | [illegible] | Plaza Name: [illegible] | 0.00 | 60.00 |
| 15-07-2025 09:48:49 | Trip (RRN No / Trip No) | [illegible] | Plaza Name Taddanpally Toll Plaza- Lane ID:1 | 0.00 | 130.00 |



అందోల్ /సంగారెడ్డి (విజన్ఆంధ్ర) జూలై 17:పుల్కల్ మండలం తాడ్ దాన్ పల్లి నేషనల్ హైవేపై ఉన్న టోల్ ప్లాజాలో నిలువు దోపిడి కొనసాగుతుంది.వాహన దారుల ఫాస్ట్ ట్రాక్ డబ్బులను డబుల్ డబుల్ గా కట్.... ఒక వాహనానికి ఒక్కసారి బదులుగా రెండుసార్లు వాహనదారుల ఖాతా నుండి డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. దీంతో వాహనదారుల జేబులకు పెద్ద ఎత్తున చిల్లు పడుతుంది.టోల్ ప్లాజా యాజమాన్యంపై తగు చర్యలు తీసుకొని వాహనదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ స్మార్ట్ యుగం కొనసాగుతున్నా మారని యాజమాన్యం వాహన దారులను గమ్యస్థానాలకు సకాలంలో చేరనివ్వకుండా సమయాన్ని వృధా చేస్తున్నారని కూడా ఆరోపణలున్నాయి.ఫాస్ట్ ట్రాక్లు ఏర్పాటు చేసినప్పటికీ కొత్త తరంలో వాహనదారుల నుండి టోల్ ప్లాజా నుండి ఒక్కసారి వెళితే అదే సమయంలో రెండు సార్లు ఆ వాహనం టోల్ ప్లాజా నుండి వెళ్లినట్టు రెండుసార్లు డబ్బులు వసూలు చేసుకోవటం ఎంత వరకు సమంజసమని వాహనదారులు నిలదీస్తున్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, నేషనల్ హైవే అధికారులు స్పందించి ఈ టోల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పలువురు వాహన దారులు కోరుతున్నారు.


# దేవరకొండలో రైతులకు సూక్ష్మసేద్య పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, జూలై 17, 2025: తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సూక్ష్మసేద్య పరికరాల పంపిణీ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 18 మంది లబ్ధిదారులకు 18 సెట్ల సూక్ష్మసేద్య పరికరాలు (పైపులు, స్ప్రింక్లర్లు) అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా వ్యవసాయం, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. రైతులు స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిదని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతులకు ప్రోత్సహిస్తుందని అన్నారు.భారతదేశంలో ఎక్కడా లేని విధంగా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గానికి 900 సెట్ల సూక్ష్మసేద్య పరికరాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధే లక్ష్యం

**- ప్రిన్స్ మెన్స్ అండ్ ఉమెన్స్ పార్లల్ ప్రొప్రైటర్ ఫెరోజ్ ఖాన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 17 ( విజన్ ఆంధ్ర ) : జీవనోపాధే లక్ష్యంగా ప్రిన్స్ మెన్స్ అండ్ ఉమెన్స్ బ్యూటీ పార్లర్ దుకాణాన్ని ప్రారంభించామని ప్రోప్రైటర్ ఫెరోజ్ ఖాన్ అన్నారు. గురువారం ప్రిన్స్ మెన్స్ అండ్ ఉమెన్స్ బ్యూటీ పార్లల్ ప్రొప్రైటర్ ఫెరోజ్ ఖాన్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. 2025 జూన్ 21 శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల డైట్ రోడ్డులో మధ్యాహ్నం 2.00 గంటల ప్రాంతంలో బిటిఎస్ కాలనీలోని ఇంటి నం.4-1-676/2/1లో వ్యాపారాన్ని ప్రారంభించామని స్పష్టం చేశారు. ఆ రోజు మధ్యాహ్నం 2.00 గంటల ప్రాంతంలో, రమేష్, నరేష్, ఇతరులు 60, 70 మందితో కలిసి వ్యాపార ప్రాంగణానికి వచ్చి నాయిబ్రాహ్మణేతరులు సెలూన్ దుకాణాన్ని నడపడానికి మీకు ఎంత ధైర్యం' అని బెదిరించారని తెలిపారు. అసభ్యకరమైన భాషలో దుర్భాషలాడుతూ దాడి చేసి, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారని ఆయన పేర్కొన్నారు. సంఘ వ్యతిరేక శక్తులు, స్థానిక ప్రజల నుండి బెదిరింపులు వస్తున్నాయని భయాందోళనతో స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన స్పందన కరువయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుత వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(%స్త్ర%) ప్రకారం వృత్తిని కొనసాగించే ప్రాథమిక హక్కును ప్రభావితం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. దాడి ఘటన చర్య అత్యంత చట్టవిరుద్ధమని, ఏకపక్షంగా పోలీసు విధులను నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిపై క్రైమ్ నం.251/2025, తేదీ.14.07.2025 ప్రకారం రమేష్, ఇతరులపై కేసు నమోదు చేసి, అక్కడ దర్యాప్తు చేపట్టారని ఆయన చెప్పారు. తన వ్యాపారాన్ని కొనసాగించడానికి భద్రత కల్పించి తన వ్యాపారాన్ని కొనసాగించడానికి, ప్రాంగణంలో పాయింట్ బుక్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు అనుసంధానించబడిన పెట్రో మొబైల్ బృందం ప్రతి (03) గంటలకు సబ్జెక్ట్ ప్రాంగణాన్ని సందర్శిస్తుందని న్యాయవాదులు వి.రఘునందన్, మహమ్మద్ అబ్దుల్ రహీం భరోసా ఇచ్చారని అన్నారు.

## గిరిజానగర్ తండాలో తాగునీటి సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలి - నేనావత్ నాగార్జున నాయక్



నల్గొండ జులై 17(విజన్ ఆంధ్ర) గిరిజానగర్ తండా గ్రామంలో గత నెల రోజులుగా తీవ్రమైన తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు. కృష్ణా వాటర్ సరఫరా అరకొరగా ఉండటంతో పాటు, పైపులైన్ లీకేజీల వల్ల నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో సుమారు 400 మందికి పైగా జనాభాకు కృష్ణా వాటర్ సరఫరానే ప్రధాన ఆధారం. అయితే, నెల రోజులుగా నీరు సరిగా రాకపోవడంతో పాటు, పలు చోట్ల పైపులు లీకై విలువైన నీరు వృథాగా రోడ్లపై పారుతోంది. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై స్పందించిన గ్రామ యువకుడు నేనావత్ నాగార్జున నాయక్ మాట్లాడుతూ, "గిరిజానగర్ తండాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కృష్ణా వాటర్ అరకొరగా వస్తోంది, పైగా పైపుల లీకేజీల వల్ల నీరు పెద్ద ఎత్తున వృథా అవుతోంది. అధికారులు తక్షణమే స్పందించి, పైపులైన్ లీకేజీలను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి, పూర్తిస్థాయిలో నీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల దాహార్తిని తీర్చాలి" అని డిమాండ్ చేశారు.తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

## ఎస్. ఆర్ .హెచ్. సెలూన్ షాపును ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి








శేరిలింగంపల్లి, జూలై 17 (విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని క్రాంతి వనం కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన SRH సెలూన్ షాప్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పాల్గొని ప్రారంభించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో SRH సెలూన్ షాప్ అధినేత రమేష్, నాయకులు తిరుపతి, శ్రీనివాస్ చౌదరి, శశాంక్,రజినీకాంత్ రెడ్డి,ఎల్లం నాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో బండారుపల్లి రోడ్డుకు బస్ షెల్టర్ నిర్మించాలి

**జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము..**



ములుగు జూలై 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలోనీ ఘనపురం బుద్ధారం వైపు బస్సు షెల్టర్ నిర్మించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి నిత్యం వచ్చిపోయే ప్రజలు, ప్రయాణికులకు కనీసం నిలువ నీడ లేక, కూర్చోవడానికి కూడా తగిన సదుపాయాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్సుల కోసం, ఆటోల కోసం నిరీక్షించేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ స్టేజి వద్ద వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ముఖ్యంగా ఆస్పత్రికి వచ్చిపోయే గర్భిణీలు,బాలింతలు, ఇతర రోగుల గోసలు, ఇక్కట్లు అంతాఇంత కావని ఆయన అన్నారు. ప్రయాణికులు పడే బాధలను సంబంధిత అధికారులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. గౌరవ ములుగు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి బస్సు షెల్టర్ నిర్మించి ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు. ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు తక్షణమే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మహేందర్, ములుగు పట్టణ అధ్యక్షురాలు కోమల, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే ఓమర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా భారతి పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ ...

**-పోతరాజుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..**

కుబీర్,జులై 17(విజన్ ఆంధ్ర): కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాలలో గురువారం ఆషాఢమాసం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు,విద్యార్థినిలు బోనాలను ఎత్తుకొని అమ్మావారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు,ఆనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు,పోతారాజుల ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పురం శెట్టి లింగయ్య మాట్లాడుతూ..తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని,ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు,బోనాల ఉత్సవాలు పల్లెల్లోనే కాకుండా,విదేశాల్లో సైతం వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతన్న, కరస్పాండెంట్ గంగా సింగ్, ఉపాధ్యాయులు సాయినాథ్ , భోజన్న, ప్రవీణ్, రాజు, దేవకి, కవిత, రాణి, శ్రీవిద్య, నందిని, పద్మ, సరోజన, గంగామణి, సరస్వతి, అస్మిత, నేహ, శృతిక, విద్యార్థిని, విద్యార్థులు,పాల్గొన్నారు.

# పేదలకు సహాయం చేయాలంటే పదవులే కాదు మంచి మనసు ఉండాలి

**- శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 17 (విజన్ఆంధ్ర) : పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని మీరందరూ ఈ విషయాన్ని గమనించాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక బృందాలకు మంజూరైన 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ మాఫీ మొత్తాన్ని స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎర్పడినప్పటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పీకర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలలో సందర్భంగా పాల్గొన్న మహిళలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, మనం మహిళలను అత్యంత గౌరవించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగనీ తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా అందిస్తున్నట్లు ఆయనతెలిపారు. మహిళా సంఘాలకు అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, మన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నారని, మహిళలు వివిధ రకాలైన వ్యాపారాలు చేసేందుకు ధైర్యంగా ముందుకు రావాలని ఆయన తెలిపారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలని సూచించారు.మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని, అందుకే ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. రుణ భీమా, ప్రమాద భీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని, అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా అమలు అవుతుందని ఆయన అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా మన వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన రెండు వేల 987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల మిత్తీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో కుటుంబానికి భూమి ఉంటే ఎంత ఆత్మ గౌరవమో అదేవిధంగా రేషన్ కార్డు ఉంటే కూడా ఆ కుటుంబానికి అంతే ఆత్మగౌరవం అని ఆయన అన్నారు. తెల్ల రేషన్ కార్డులు తీసుకునే వారు పేదలు. రేషన్ కార్డుతో చౌకగా బియ్యం అందితే కుటుంబంతో కడుపు నిండా అన్నం తింటారని, కానీ గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారని,అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు వస్తాయని, కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నాం అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద భారం వేసిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒక గాడిలో పెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళం, పెళ్ళిలో తులం బంగారం కూడా వచ్చేది. మీరు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. త్వరలోనే మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సభాపతికి పెద్ద ఎత్తున మహిళలు బోనాలు, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సంఘాలకు చెక్కులను, అర్హులైన పేదలకు స్పీకర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, హెల్ప్ డైరెక్టర్ జాన్సన్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీవో సభ్యులు జాఫర్, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జానకి పాల్గొన్నారు.

## పెద్దపల్లి - మరికల్ బిటి రోడ్డుకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర)జులై 17: పెద్దపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన పెద్దపల్లి నుంచి మరికల్ బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసి, రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించిన మన ప్రియతమ నాయకులు, ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి . అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ గ్రామ ప్రజలకు అభివృద్ధి పట్ల తన కట్టుబాటును చాటిచెప్పారు. రహదారి అభివృద్ధి ద్వారా స్థానికులకు మెరుగైన రవాణా సదుపాయాలు, వేగవంతమైన వాణిజ్య అభివృద్ధి అవకాశాలు లభించనున్నాయి. గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంక్ ని ప్రారంభించారు . ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేరువయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ రాజగోపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రమణారావు, మాజీ ఎంపిటిసి విజయమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచి బాలస్వామి గౌడ్, సత్యపాల్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు మాజీ యంపీటీసీ విజయమ్మ వెంకటయ్య గారు ,మాజీ సర్పంచ్ లు బాలస్వామి గౌడ్ గారు ,సత్యపాల్ రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్,జూలై17 : రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బీబీ నగర్, సదాశివపేట, జడ్చర్లలో సోదాలు జరిగాయి. బీబీనగర్లో లెక్క చూపని రూ.61,430 నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ.. 12 మంది ఏజెంట్లను గుర్తించింది. జడ్చర్లలో రూ.30,900, సదాశివపేటలో రూ.5,500 నగదును స్వాధీనం చేసుకుంది. జారీ చేయాల్సిన భారీగా రిజిస్ట్రేషన్ దస్త్రాలను సిబ్బంది తమ వద్దే ఉంచుకున్నట్లు- ఏసీబీ నిర్ధరించింది. కార్యాలయాల్లో సీసీ కెమెరాలు లేనట్టు- గుర్తించింది. ఏజెంట్ల ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎసిబి రంగంలోకి దిగింది.

# డబ్బులు అడిగితే ఇవ్వొద్దు

**- వంద శాతం నిజాయితీగా ఉంటా**
**ఎవరైనా అడిగితే నిలదీయండి**
**- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): తన పేరు చెప్పి ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వొద్దు, తాను వంద శాతం నిజాయితీగా ఉంటా, అహర్నిశలు ప్రజా సంక్షేమానికి పాటుపడతా అంటూ మాజీ మంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 'నా పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే నిలదీయాలని సూచించారు. అంతే కాదు, 'మా ఎమ్మెల్యే అలాంటి వారు కాదని, ఎప్పుడూ అడగలేదని' వారికి గట్టిగా చెప్పాలన్నారు. ప్రతి ఒక్కరు తనను నేరుగా కలువవచ్చు అని కూడా ఆయన చెప్పారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు. తాను ప్రజా సేవ చేయడానికి ఉన్నానని, దీన్ని గమనించి ప్రజలు సహకరించాలని అన్నారు. నా పరిధిలో ఉన్నంతవరకు నిస్వార్ధంగా నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహాకరిస్తానని చెప్పారు. ఇక పోతే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదల సంక్షేమ్మాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఒక దాని వెంట మరొకటి ప్రాధాన్యత క్రమంలో పని చేస్తానని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న మహిళా భవన్ కోసం ఎంపీ కడియం కావ్య నిధుల నుండి మరో రూ. 5 లక్షలు ఇప్పిస్తాన్ని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముగ్గురు ఆడ పిల్లల తండ్రిగా మహిళలంటే తనకు అపరమైన గౌరవం అని, మహిళలు ఇంటిని, సంసారాన్ని చక్కదిద్దడంలో చాలా వరకు సఫలీకృతం అయ్యారని, అందుకే మహిళలు అంటే ఎంతో నమ్మకం అని అయన అన్నారు. మగ వాళ్ల అందరూ చెడ్డ వాళ్ళు కాదని, కొందరు మంచి వాళ్లు ఉన్నారని కూడా చెప్పారు. పనికి మాలిన బి. ఆర్.ఎస్ వాళ్లు రాష్టాన్ని 10 ఏళ్ళు దోచుకుని బయట పడ్డారు. పైస అభివృద్ధి చేయలేదు, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాదుకోవాల్సిన అవసరం మన అందరిపైన ఉండన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# పెట్రోలియం ట్యాంకర్ల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**





కాప్రా/జులై 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : చర్లపల్లి బీపీసీఎల్ యూనిట్ లో డ్రైవర్లు, హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక రవాణా కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హిట్ అండ్ రన్ కేసుల్లో న్యాయం జరగాలని, కనీస వేతనం రూ.26,000, నైపుణ్య కార్మికులకు రూ.36,000 చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్ పాలసీ, ప్రమాద భీమా, విద్యా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. డ్రైవర్లపై భారీ జరిమానాలు, శిక్షలు అన్యాయమని, మోటారు వాహనాల చట్టాన్ని న్యాయంగా అమలు చేయాలని అన్నారు. జూలై 9 కార్మిక సమ్మె విజయవంతమైందని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం ఏర్పాటు అభినందనీయం

– మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుఎర్ర అశోక్

బీపీసీఎల్ డ్రైవర్లు, హెల్పర్లు సీఐటీయూ యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం. ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యం అవుతాయని అన్నారు.

ఐక్యతే మార్గం..

– మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్

ఒక్కడొక్కడిగా కాకుండా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అవసరమైతే ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

జీఓ 282 రద్దు చేయాలి

జి. శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు

12 గంటల పనివిధానం అన్యాయం. 8 గంటల పని విధానాన్ని పాటించాలి. జీవో 282ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభకు తెలంగాణ పెట్రోల్ లియం చర్లపల్లి యూనిట్ అధ్యక్షుడు పి.గణేష్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మేడ్చల్ జిల్లా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్. బాధ్యుడు బంగారు నర్సింగరావు, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బి.వి.సత్యనారాయణ, డంపింగ్ యార్డ్ హెచ్ ఐ ఎం ఎస్ డబ్ల్యూ యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్, చర్లపల్లి బీపీసీఎల్ యూనిట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు షరీఫ్, మల్లేష్ , సంయుక్త కార్యదర్శులు ఆంజనేయులు నాగస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి రాజిరెడ్డి, కోశాధికారి చెన్నకేశవులు, సభ్యులు మహేష్, రాజారెడ్డి, ఖాజ, కుమారస్వామి, నాగరాజు, గంగాధర్ పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన "సంపంగి గ్రూప్"



హైదరాబాద్ జులై 17 ( ఆకెళ్ళ. విశ్వనాధ్) : తెలంగాణ రాష్ట్రంలోని నారాయణఖేడ్ ప్రాంతాల్లో సేంద్రియ ఎరువులతోనే ఖర్జూర పళ్ళను పండిస్తూ వాటిని ఎక్స్పోర్ట్ చేస్తూ ఎంతో పేరు సంపాదించిన ప్రముఖ డేట్స్ ఫార్మింగ్ సంస్థ "సంపంగి బయో ఫామింగ్ గ్రూప్" పూర్తిగా సేంద్రియ ఎరువులనే వాడి దేశంలోనే మొదటి సారిగా డేట్స్ లను పండిస్తూ అధిక దిగుబడులను సంపాదిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న "సంపంగి బయో ఫామ్స్" సంస్థని గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ గుర్తించి కంపెనీకి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం కల్పించి "సంపంగి బయో ఫామ్స్" కుగిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" గుర్తింపు ప్రశంశా పత్రాన్ని మూమెంట్ ప్రధానం చేశారు. నగరంలోని ఒక హోటల్లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రధానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వం ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు హాజరై మాట్లాడుతూ, భారతదేశం, మలేసియా, సింగపూర్, య ఎ ఈ, యు ఎస్ ఎ, ఘనా, ఒమాన్ ఇతర దేశాలలో సేంద్రియ ఎరువుల తోనే ఫార్మింగ్ చేస్తూ రైతులకు ఎంతో ఆదర్శంగా సంపంగి సంస్థ నిలుస్తున్నదని తెలుపుతూ, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ డాక్టర్. రమేష్ సంపంగికి, మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సురేష్ సంపంగి లకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ను అందజేసి, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంపంగి ప్రతినిధులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్



గజ్వేల్, 17 జూలై 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ప్రహర్ష డైరీ ఫార్మ్ లో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో భాగంగా 16 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని గజ్వేల్ మార్కెట్ చైర్మన్ శ్రీ వంటేరు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు డ్రిప్పు 80 నుంచి 100 శాతం వరకు, మొక్కలపై 90 శాతం సబ్సిడీ ఇస్తుందని, అలాగే మొక్కలు నాటిన 4 సంవత్సరాల వరకు ఎకరానికి సంవత్సరంకు రూ.4200 అంతర పంటలకు ఎరువులకు రైతుల అకౌంట్లో జమ చేస్తుందని తెలిపారు. ఇప్పటికే మండలంలో 570 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారని, ఇంకా ఆసక్తి ఉన్న రైతులు ఈ ఆయిల్ పామ్ తోటలను పెట్టి అధికాదాయం పొందాలని కోరారు.

ములుగు సహాయం వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సబ్సిడీలను ఉపయోగించుకుని ఆయిల్ పామ్ తోటలను వేసుకొని నాలుగు సంవత్సరాలు వరకు అంతర పంటలు సాగు చేసుకుని ఆదాయం తీసుకోవచ్చుని, ఆయిల్ ఫామ్ సాగు పై ఎలాంటి సందేహాలు ఉన్న ఉద్యాన, వ్యవసాయ మరియు ఆయిల్ ఫెడ్ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి. స్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, గజ్వేల్ హార్టికల్చర్ ఆఫీసర్ సౌమ్య, వ్యవసాయ అధికారులు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులు, మీ-సేవా కేంద్రాలను తనిఖీ చేయండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**




నిజామాబాద్, జూలై 17 :( విజన్ ఆంధ్ర )జిల్లాలోని అన్ని రేషన్ షాపులు, మీ-సేవా కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ గురువారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా వివిధ అంశాలపై తహసిల్దార్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో లోటుపాట్లకు తావులేకుండా ఉండేందుకు గాను క్షేత్రస్థాయిలో చౌక ధరల దుకాణాలను సందర్శించి, వాటి పనితీరును పరిశీలించాలని సూచించారు. అన్ని రేషన్ షాపులలో పక్కాగా నిబంధనలు అమలయ్యేలా, సక్రమంగా నిర్వహణ జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మీ-సేవా కేంద్రాలలో దరఖాస్తుదారుల నుండి నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుందని, అధిక డబ్బులు వసూలు చేసే కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల నుండి ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ ఎక్కడ కూడా ఫిర్యాదులు రాకూడదని అన్నారు.కాగా, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తూ, పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులను పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పురోగతిని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీఓలు ప్రతిరోజూ పర్యవేక్షిస్తారని, తాను కూడా క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. భూభారతి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినందున, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు, కొత్త సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన జరపాలన్నారు. అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు కాకుండా పక్కాగా వెరిఫికేషన్ చేయాలని సూచించారు. రేషన్ కార్డుల జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, వారి కార్డులను రద్దు చేయాలని అన్నారు. అయితే అర్హులైన ఏ ఒక్కరి కార్డు కూడా రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తహసిల్దార్లు స్వయంగా పరిశీలన జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేసుకుంటున్న లబ్దిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా జరిగేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇళ్ళకు సేకరించే ఇసుకకు డబ్బులు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ ఇళ్ళ పేరిట ఇసుక పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులపై ఇసుక చార్జీల రూపంలో అదనపు భారం పడకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయండి

**-ఉన్నత విద్యమండలి చైర్మన్ కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



ముధోల్, జూలై 17(విజన్ ఆంధ్ర): ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి ని కోరారు,ముధోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన చైర్మన్ కు వినతి పత్రాన్ని అందించారు,కళాశాలలో థర్డ్ ఇయర్ ప్రారంభమైన సందర్భంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని,దానికి అనుగుణంగా లెక్చరర్, నాన్ టీచింగ్ ఉద్యోగాలను నియమించాలన్నారు, దీనికి చైర్మన్ స్థానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు,ఎమ్మెల్యే వెంట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెద్దోల్ల విఠల్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షులు రోళ్ల రమేష్, మాజీ సర్పంచ్ అనిల్, నాయకులు ధర్మ పురి సుదర్శన్, తాటివార్ రమేష్, సంజీవ్ తో సౌంప్లీ రమేష్, పండిత్ రావు తదితరులున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్-2025 లో ఉత్తమ ర్యాంకు సాధించిన రామగుండం బల్దియా

**- సిబ్బందిని అభినందించిన అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ.**



గోదావరిఖని జూలై-17 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షన్-2025 లో రామగుండం బల్దియా ఉత్తమ ర్యాంక్ సాధించిందని అదనపు కలెక్టర్, కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 4589 పట్టణాలతో పోటీ పడి 216 వ ర్యాంకు సాధించడం విశేషం . అలాగే తెలంగాణ రాష్ట్రం లోని 143 మునిసిపాలిటీలలో 28 వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మల్కాపూర్ వద్ద నిర్మించిన ఎఫ్ సి టి పి ఉపయోగంలోకి తీసుకు రావడంతో రామగుండం నగరం కు ఓ డి ఎఫ్ ప్లస్ ప్లస్ హోదా దక్కింది. రామగుండం నగరం మెరుగైన ర్యాంకు సాధించడానికి ఈ హోదా తోడ్పడింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదలకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. కాగా రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించడానికి కృషి చేసిన అధికారులు , సిబ్బందిని అదనపు కలెక్టర్ అభినందించారు.

# అడ్డగోలు తీరు

# అక్రమా నిర్మాణాల జోరు..

# ఎవరు పట్టించుకోరు

**కాప్రా సర్కిల్లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు**

**చక్రం తిప్పుతున్న చైన్ మెన్ బాలరాజు**

**పట్టించుకోని పై అధికారులు..?**

**లక్షల్లో దోచుకుంటున్న నేతలు అధికారులు.**

**ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం**

**అధికారులు ప్రజాప్రతినిధులపై**

**వెల్లువెత్తుతున్న విమర్శలు**

**బల్దియా ఆదాయానికి భారీ గండి**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**



కాప్రా/జులై 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ప్రతినిధి): అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులే వాటి ఆజ్యం పోస్తుంటే రోజురోజుకు అక్రమ నిర్మాణాలు వేలుస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేస్తున్న అటువైపు సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు కాప్రా సర్కిల్ మున్సిపల్ అధికారులపై వెలువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతూ వాటిని అరికట్టేందుకు చట్టాలను తీసుకొచ్చి పారదర్శకంగా ప్రజలకు అందించాలని కృషి చేస్తున్న కొందరు అధికారుల తీరుతో ఆ ప్రయత్నం నీరు గారిపోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాప్రా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని స్థానికులు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.



అనుమతులకు మించి

గ్రేటర్ పరిధిలోని కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అసమర్థతతోనే అక్రమ నిర్మాణాలకు కారణమని ఆయా ప్రాంతాల వారు పేర్కొంటున్నారు. సర్కిల్లోని కాప్రా, ఏ. ఎస్. రావు నగర్, చర్లపల్లి డివిజన్ లలో అనుమతులు లేని నిర్మాణాలు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి అధికారుల చేతులు తడిపి అనుమతులకు మించి నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు



వాపోతున్నారు. అనుమతులకు మించి ఉన్నాయంటే ఇక్కడి అధికారుల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు కుమ్మక్కై సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణలకు ఉతమిస్తున్నారు. అక్రమ (షెటర్లు,షెడ్, )అదనపు అంతస్తూ పెంట్ హౌస్, లకు ఇంత అని ఓ ప్యాకేజ్ మాట్లాడుకున్నట్లు సమాచారం అడిగినంత ఇవ్వకుంటే బెదురులకు సైతం దిగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..?



టౌన్ ప్లానింగ్ పర్యవేక్షణ లోపం

అక్రమ నిర్మాణ షెడ్ల నిర్మాణ పనులు చేపట్టకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత స్థానికంగా ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులు చూసుకోవాల్సి ఉంటుంది. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ (షెడ్డు) అదనపు పనులు జరుగుతున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఈ తరహా విమర్శలు వినిపిస్తున్నాయి. జి.హెచ్.ఎం.సి. అధికారులకు భారీగా ముడుపులు చెల్లించి ఇష్టానుసారంగా పనులు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణ మోహన్**

ఆదాయానికి గండి

కొందరి అధికారుల ఇష్టానుసారంతో సర్కిల్ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాల కారణంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడుతుందని అనుమతులు ఇచ్చే ముందలే మామూలు ఇచ్చాము కదా అని ఇష్టానుసారంగా నిర్మాణాలు వేలుస్తున్నాయి నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాల్సిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ పూర్తిగా విఫల మైంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఆహ్లాదకర వాతావరణంగా తీర్చిదిద్దాలి

**- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 17 ( విజన్ ఆంధ్ర ) : పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా అనంతగిరి గుట్ట ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ జిల్లాలో సభాపతి పర్యటనలో భాగంగా అనంతగిరిగుట్ట పైన అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పర్యావరణ పట్టణ పార్క్ అభివృద్ధి పనులకు, పట్టణ కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో క్రీడా ప్రాంగణం పునః నిర్మాణం, బ్యాడ్మింటన్ కోర్టు ఏర్పాటు నిర్మాణ పనులకు శంకుస్థాపనలతో పాటు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి అధికారులనుద్దేశించి మాట్లాడుతూ... అనంతగిరి అటవీ ప్రాంతంలో పర్యాటకులకు మంచి అనుభూతి, సంతృప్తిని కలిగించే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సుదీర్ఘ కాలంగా అవసరానికి వచ్చే నిర్మాణాలతో పాటు సదుపాయాలను నాణ్యతతో పకడ్బందిగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆకుపచ్చ తెలంగాణ దిశగా పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. కోటి రూపాయల వ్యయంతో చేపట్టే వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ పునఃనిర్మాణ, బ్యాడ్మింటన్ కోర్టు పనులను నాణ్యత లోపము లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని




సంబంధిత అధికారిని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో వాసు చంద్రలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి**

**- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్**

**- 200 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 17,(విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ లు అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 200 మంది ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందని రాబోయే మూడేళ్లలో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు



చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు.మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ మాట్లాడుతూ నిరుపేద ముస్లిం మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టుమిషన్లను అందించడం జరుగుతుందన్నారు.ముస్లిం మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణబద్ధమై పనిచేస్తుందన్నారు.పట్టణంలో రూ.25 లక్షలతో బట్టల కటింగ్ మిషన్,బటన్ మిషన్ లు ఏర్పాటు కు నిధులు కేటాయిస్తామని ఆసక్తి ఉన్న ముస్లిం మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.మిషన్లు రానివారికి మరిన్ని మిషిన్లు కేటాయించి వారికి అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఖురేషి,నాయకులు యూసుఫ్ తాజ్,అమీరుద్దీన్,తఖి బాబా దర్గా పీఠాధిపతులు సయ్యద్ గయాసుద్దీన్ ఖాదిరి,గందే చంద్రకాంత్, మనోహర్ గౌడ్, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## బావితరాల భవిష్యత్‌కు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజమాబాద్ జూలై17 :( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ రూరల్ సారంగాపూర్ అర్బన్ పార్కులో అటవీశాఖ అధికారులు నిర్వహించిన 76వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని అన్నారు. మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని అటువంటి పర్యావరణం మొత్తం నేడు కాలుష్యం అవుతుందని అన్నారు. హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని ఔషాద గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని అన్నారు. కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు RSS వంటి సంస్థలు పెరుగుతున్న జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషాద మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.







భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని,పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని బావి తరాలకు కాలుష్యం రహిత సమాజాన్ని అందించగలుగుతాం అన్నారు. ఈ 76వ వన మహోత్సవం సందర్భంగా అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడలని పిలుపునిచ్చారు, ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని తెలియజేసారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్ DFO , సంజయ్ FRO ,రవిమోహన్ FRO, రాధికా FRO , గ్రీన్ జనార్దన్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పుట్ట వీరేందర్, ఆనంద్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూలై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

**వామపక్ష విద్యార్థి సంఘాలు నాయకుల పిలుపు**

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 17 ( విజన్ ఆంధ్ర ) : జూలై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు నాయకుల పిలుపునిచ్చారు. వామపక్ష విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యూ, ఏఐఎఫ్డీఎస్, ఏఐఎస్బి ,ఏఐడిఎస్ఓ ,ఏఐపీఎస్యూ ఆద్వర్యంలో గురువారం బాలసముద్రం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి, పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష, ఏఐఎస్బి హనుమకొండ జిల్లా కన్వీనర్ రోహిత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు.ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలని,



ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని, ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలన్నారు. 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు ,మేధావులు, కవులు,కళాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. బంధు జయప్రదం చేయాలని 18న అంబేద్కర్ జంక్షన్‌లో ఉదయం 11గంటలకి పోస్టర్ ఆవిష్కరణ, 19నకాళోజీ జంక్షన్ లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, 21న జిల్లా వ్యాప్తంగా విద్య సంస్థలకు విద్యార్థి సంఘాల వినతి, 23న విద్యాసంస్థల బంధు నిర్వహిస్తూ భారీ, బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జక్కుల భానుప్రసాద్, వేల్పుల చరణ్, బొజ్జ జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ చెన్నూరి సాయి కుమార్, మల్లేష్, బైరెడ్డి జశ్వంత్, రాహుల్ గణేష్. (ఏఐఎఫ్డిఎస్) జిల్లా నాయకులు పూల బోయిన రాజు, (పిడిఎస్ యు) నాయకులు బాలకృష్ణ, వంశీలతోపాటు పాల్గొన్నారు.

# వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి జూలై 17 (విజన్ ఆంధ్ర): మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషినగర్ కాలనీ లోని నారాయణ కాలేజ్ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ లోని సాయి సుకదం అపార్ట్మెంట్ వరకు రూ. 45లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ (Storm Water Drain) నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు GHMC ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన PAC చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 45 లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని, వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా, వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని. త్వరలో నే వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులకు తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని , చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో GHMC ఇంజనీరింగ్ విభాగం అధికారులు AE సంతోష్ వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, నాయకులు అక్బర్ ఖాన్, MD ఇబ్రహీం,నరేందర్ బల్లా, యూసఫ్, సందీప్ రెడ్డి, మహ్మద్ కాజా మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. జూలై 17 (విజన్ ఆంధ్ర): హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో వైభవంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, మల్లేష్ గౌడ్, సంజయ్ గౌడ్,శ్రీనివాస్ కేశవ్, గోపాల్, అశోక్ తేజ,మహేష్,యాదగిరి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## గవర్నర్ చేతుల మీదుగా ఎంబీఏ గోల్డ్ మెడల్ అందుకున్న రష్మి





నిజామాబాద్, జూలై 16 (విజన్ ఆంధ్ర): తెలంగాణ యూనివర్శిటీలో బుధవారం పట్టభద్రుల మహాసభ (కన్వొకేషన్) లో ఎంబీఏ విభాగంలో ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన రాష్మి తిగలపల్లికి గోల్డ్ మెడల్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తెలంగాణ యూని వర్శిటీ ఛాన్సలర్, జిష్ణు దేవ్ వర్మ అందజేశారు. రాష్మీ ఈ అవార్డును సాధించడంపై యూనివర్శిటీ అధ్యాపక వర్గం, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. ఆమె నిరంతర శ్రమ, అంకితభావం, ప్రతిభకు ఇది నిలువెత్తు గుర్తింపుగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పురస్కరించుకుని రశ్మి మాట్లాడుతూ, “ఇది నా జీవితంలో ఒక ముఖ్య ఘట్టం. నాకు మార్గనిర్దేశనం చేసిన ఉపాధ్యాయులకు, నా కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అని భావోద్వేగంగా స్పందించారు. రశ్మి తిగలపల్లి, టీ. లత, టీ. అనిల్ కుమార్ దంపతుల రెండవ కుమార్తె. ఆమె తల్లి టీ. లత ఒక ప్రైవేట్ పాఠశాలలో హెచ్ఆర్ డైరెక్టర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తండ్రి టీ. అనిల్ కుమార్ ఇటీవలే పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్గా రిటైర్ అయ్యారు. విద్యకు ప్రాధాన్యం ఇచ్చే కుటుంబంలో పెరిగిన రశ్మికి ఇది తగిన గుర్తింపు అని పలువురు కొనియాడారు. ఈ అవార్డు ఆమె భవిష్యత్ కెరీర్కు మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉన్నదని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వివేక్‌కు తప్పిన ప్రమాదం.. ఏం జరిగిందంటే..



మెదక్: రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి పెను ప్రమాదం తప్పింది. మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో ఆయన కాన్వాయ్ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ముందు వెళ్తున్న ఓ కారు సడెన్ బ్రేక్ వేయడంతో 4 కార్లు ఒకదానికొకటి ఢీ కొట్టాయని, దీంతో కార్ల ముందు భాగం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు.

కాగా, ప్రమాదానికి ముందు ఆయన నర్సాపూర్‌లో పర్యటించారు. అర్హులందరికీ కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రేషన్ కార్డులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక మహిళ ఆర్థికంగా నిలబడితేనే కుటుంబం బాగుంటుందన్నారు. అలాగే, విద్యాశాఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టిందని వెల్లడించారు.

ఈ నేపథ్యంలోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పర్యటన అనంతరం ఆయన తిరుగు ప్రయాణం చేస్తుండగా తన కాన్వాయ్‌కు ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది..

# ముగ్గురి వద్దనే వెయ్యి కోట్లా... వీళ్లు దొరికినోళ్లు... దొరకనోళ్లు ఇంకెంత మందో బిలి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 17 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో మొట్టమొదటిగా కాలేశ్వరం పై కోడై కూస్తున్న విషయం వాస్తవం తేటతెల్లమైంది మొదటి మొట్టమొదటిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నుండి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా కుంభకోణం జరిగింది అన్నదానికి ఇదొక చక్కని నిదర్శనం అని చెప్పుకోవచ్చు ఇంజనీర్ల పరిస్థితి ఈ విధంగా ఉంటే ఇక మిగతా కాంట్రాక్ట్ చేస్తున్న వారి వద్ద ఎంత సొమ్ము చేసుకున్నారు మీరే ఊహించుకోవచ్చు దంచిన కాడికి బుకిందని కూలిగా కాళేశ్వరం ప్రాజెక్టు కొందరు నీటిపారుదల శాఖ అధికారులకు వరంగా మారింది. కోట్ల రూపాయల నిధులను కూడబెట్టారనడానికి ఏసీబీ గత కొంతకాలంగా జరుపుతున్నదాడులతో స్పష్టమవుతుంది.ఇప్పటి వరకూ కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులందరూ కోట్లు కూడబెట్టుకున్నారు. దీన్ని బట్టిచూస్తుంటే కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులకు కాసుల వర్షం కురిపించిందని ఏసీబీ దాడుల ద్వారా అర్థమవుతుంది. ఇప్పటి వరకూ ముగ్గురు నీటి పారుదల శాఖ అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో ముగ్గురి నుంచి దాదాపు వెయ్యి కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు కనుగొన్నారంటే ఏ రేంజ్ లో అవినీతికి పాల్పడ్డారో అర్థమవుతుంది. ప్లాట్లు, ఫ్లాట్లు, వ్యవసాయ భూములు, విల్లాలు, ఖరీదైన కార్లు, బంగారం, వెండి ఆభరణాలు చూసి ఏసీబీ అధికారులే అవాక్కవుతున్నారు. ఈరేంజ్లోసంపాదించారంటే కాళేశ్వరం ఎంత వరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. మురళీధరావు ఆస్తులు చూస్తే... నీటిపారుదలశాఖ మాజీ ఈఎన్సీ మురళీధరావు ఇంట్లో జరిపిన సోదాల్లో కోట్లాది రూపాయల అక్రమార్జన బయటపడిందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. ఆయన ఆస్తుల విలువ ఆరువందల వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లో విలువైన భూములు, ఇంటి స్థలాలలతో పాటు పవర్ ప్రాజెక్టు, ఖరీదైన ఫ్లాట్లు, ఇంటి స్థలాలు, విల్లాతో పాటు బంగారం, వెండి ఆభరణాలను




ఉన్నట్లు కనుగొన్నారు. ఇక బ్యాంకు లాకర్లను కూడా తెరవాల్సి ఉంది. అది తెరిస్తే ఇంకా ఎన్ని ఆస్తులు బయటపడతాయోనంటున్నారు. హైదరాబాద్ లోని మోకిలాలో 6,500 చదరపు గజం స్థలం ఉంది. అలాగే హైదరాబాద్ శివార్లలో పదకొండు ఎకరాల సాగు భూమి కూడా ఉంది. జహీరాబాద్ లో టూ కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టు, బంజారాహిల్స్, యూసఫ్ గూడ, కోకపేట, బేగంపేట్లో నాలుగు ఫ్లాట్లు, నాలుగు ఇళ్లస్థలాలను ఉన్నట్లు సోదాల్లో ఏసీబీ అధికారులు కనుగొన్నారు.వరంగల్, కోదాడా ప్రాంతంలోనూ అపార్ట్ మెంట్లతో పాటు కొండాపూర్ లోని ఖరీదైన విల్లా ఉంది. అయితే లాకర్ ఓపెన్ చేస్తే మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశముందని భావిస్తున్నారు.నూనె శ్రీధర్ ఆస్తులు రెండు వందల కోట్లు...ఇక కొన్నాళ్ల క్రితం మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నూనె శ్రీధర్ అక్రమార్జనను కూడా ఏసీబీ అధికారులు వెలికి తీశారు కాళేశ్వరం మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా ఉన్ననూనె శ్రీధర్ భారీగా ఆస్తులను కూడబెట్టినట్లు సోదాల్లో కనుగొన్నారు. అమీర్ పేట్ లో కమర్షియల్ కాంప్లెక్స్ తో పాటు ఇక తెల్లాపూర్ లో విల్లాతో పాటు కరీంనగర్ లో మూడు ఇళ్లు, షేక్ పేట్ లో ఒక ఫ్లాట్, ఇంకా వ్యవసాయ భూములున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. ఇవి కాకుండా కరీంనగర్, హైదరాబాద్, వరంగల్ లలో పందొమ్మిది ఓపెన్ ప్లాట్లు ఉన్నాయని ఏసీబీ దర్యాప్తులో వెల్లడయింది. దీంతో పాటు పదహారు ఎకరాల వ్యవసాయ భూమి కూడా ఉంది. ఇక కార్లు, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు కూడా ఉన్నాయి. వీటి మొత్తం ఆస్తుల విలువ రెండు వందల కోట్లకుపైగానే ఉంటుందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. లాకర్లు ఓపెన్ చేసిన తర్వాత మరిన్ని ఆస్తులు బయటపడ్డాయి. హరిరామ్ ఆస్తులివీ...కాళేశ్వరం మాజీ ఈఎన్సీ హరిరామ్ ఇంటిపై ఏసీబీ సోదాలు కొంతకాలం క్రితం జరిగాయి. హరిరాం ఇళ్లు, ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.

ఈ ఆస్తుల విలువ రెండు వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేశారు. హరిరామ్ భార్య కూడా ఇంజనీరింగ్ అధికారిగా పనిచేస్తుండటంతో ఆమె ఇళ్లలోనూ తనిఖీలను నిర్వహించారు. హరిరామ్ కు శామీర్ పేట్ లో ఒక విల్లాతో పాటు, కొండాపూర్ లో విల్లా, శ్రీనగర్ కాలనీ లో ఒక ఫ్లాట్ తో పాటు మాదాపూర్ లోనూ మరొక ఫ్లాట్ ఉందని తేల్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోనూ కమర్షియల్ స్పేస్ ను హరిరామ్ కొనుగోలు చేసినట్లు ఏసీబీ అధికారులు కనుగొన్నారు. మర్కూక్ మండలంలో ఇరవై ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమితో పాటు, పటాన్ చెర్వులో ఇరవై కుంటల భూమి, హైదరాబాద్ లోని శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్లు ఇళ్లు, బొమ్మల రామారంలో ఒక ఫామ్ హౌస్, కుత్బుల్లాపూర్ లో ఓపెన్ ఫ్లాట్, మిర్యాలగూడలో ఒక ఫ్లాట్, మామిడితోట, రెండు బీఎండబ్ల్యూ కార్లు, బంగారు ఆభరణాలు, నగదు కూడా ఉన్నట్లు గుర్తించారు. ఇలా ముగ్గురి ఆస్తుల విలువే మార్కెట్ విలువ వెయ్యి కోట్ల రూపాయలకు పైగానే ఉండటంతో కాళేశ్వరం కాసులు కురిపించిందని చెప్పకనే చెప్పొచ్చు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ



గజ్వేల్, 17 జూలై 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్, వాసవి యూత్ క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ మానవసేవి మాధవసేవాని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు గోశాలలో గోవుల పూజలు నిర్వహించి, వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు అంగడిపేట్ హనుమాన్ దేవాలయం మీద పులిహోర పంపిణీ అనంతరం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన రీజియన్ చైర్మన్ వివిఎన్ కేసి జిఎఫ్ పుల్లూరు శశాంక్, రీజియన్ సెక్రటరీ వివిఎన్ కేసి జిఎఫ్ తొడుపునూరి కృష్ణవేణి, జోన్ చైర్మన్ వివిఎన్ కేసీ జిఎఫ్ హరి కిరణ్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ వారి సేవలు అభినందనీయం అని, సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక అన్నదాన కార్యక్రమం, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో గంగిశెట్టి వెంకటేశం, సిద్ది నవీన్, సిద్ధిరాములు, సంపత్, ప్రసాద్, ఉమేష్, కైలాస ప్రశాంత్, కాపర్తి సంతోష్ , టీ రాజు, ఉప్పల కృష్ణమూర్తి, శంకరయ్య, వాసవి క్లబ్ సభ్యులు, వాసవి యూత్ క్లబ్, వాసవి మహిళా క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

## పవిత్రమైనటువంటి వృత్తి న్యాయవాద వృత్తి- ఘనంగా సిద్దిపేట బార్ అసోసియేషన్ లో అంతర్జాతీయ న్యాయవాద దినోత్సవ వేడుకలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 17 ( విజన్ ఆంధ్ర): సిద్దిపేట బార్ అసోసియే షన్ అధ్యక్షులకు సన్మానం నేడు అంతర్జాతీయ న్యాయవాద దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపల్లి జనార్దన్ రెడ్డినీ, సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో న్యాయవాది వర్కోలు రాజలింగం ను లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బాబాయ్ మాతా సన్మానించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపల్లి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అత్యంత పవిత్రమైనటువంటి వృత్తి న్యాయవాద వృత్తి ఈ వృత్తిలో ఎంతోమంది న్యాయవాదులు ప్రజాసేవ చేసుకుంటూ ప్రజలకు అండదండగా నిలుస్తు న్నారన్నారు.. న్యాయవాద మిత్రులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే ప్రెస్ క్లబ్ లో న్యాయవాది వర్కోలు రాజలింగం మాట్లాడుతూ న్యాయ వాదులు అంటే సామాజిక ఇంజనీర్లు అని కొనియాడుతూ న్యాయవాద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ పీపీ జీవన్ రెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# కూలీగా పని చేస్తూ... దొంగతనాల వైపు అడుగులు

**షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా ను అరెస్ట్ చేసిన నిర్మల్ పోలీసులు! నిర్మల్ జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్...**

నిర్మల్ జులై 17(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కేసు యొక్క ముఖ్య విషయం ఏమనగా, మహారాష్ట్రలోని ఉమ్రికి చెందిన ముగ్గురు బంధువులు..

1. రాజు సింగ్ మోహన్ సింగ్ భవారి, 2. సేవక్ సింగ్ రఘుబీర్ సింగ్, 3. సుర్దీప్ సింగ్ జూని , వీరు మద్యానికి, జల్సాలకు బానిసలుగా మారి, కూలీగా పనిచేస్తూ వచ్చిన డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ ముగ్గురు కలిసి రూపొందించిన పథకం ప్రకారం, 12.07.2025 రాత్రి 09:00 గంటల సమయంలో, MH26 BR 9554 నంబరు గల మోటార్ సైకిల్ పై ఉమ్రి నుండి భైంసా మీదుగా నిర్మల్ వస్తూ, కొండాపూర్ బ్రిడ్జి నుంచి కనకాపూర్ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ పెట్రోల్ బంక్ సమీపంలోని ఇంటి ముందు నిలుపుదల చేయబడిన TS-18-7614 నంబరు గల బైక్‌ను దొంగిలించి, అదే గ్రామంలో ఉన్న బస్‌స్టాండ్ ఏరియాలోని ఓ గోల్డ్ షాప్ కు వెళ్లి, తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి, షట్టర్‌ను పైకి లేపి షాప్‌లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం చేశారు. అదే రాత్రి ఉమ్రికి తిరిగి వెళ్తున్న సమయంలో, మార్గమధ్యలో కుంటాల మండలం, కల్లూరు గ్రామం బస్‌స్టాండ్ సమీపంలో బైక్‌ను ఆపి, అక్కడి రెండు షాపుల తాళాలను ఇనుప రాడ్‌తో పగులగొట్టి, ఒక్క షాప్‌లో రూ. 1,000, మరొక షాప్‌లో రూ. 1,500 నగదును దొంగతనం చేశారు. అనంతరం ఉమ్రికి తిరిగి వెళ్లిపోయారు. ఈ వరుస దొంగతనాల నేపథ్యంలో, నిందితులను త్వరగా పట్టుకోవాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల గారి ఆదేశాల మేరకు, సోన్ సీఐ B. గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. తేది 17.07.2025 న, నిందితులు నిర్మల్ గాంధీ చౌక్ వద్ద దొంగతనమైన ఆభరణాలను విక్రయించడానికి వచ్చిన సమాచారంతో అప్రమత్తమైన ప్రత్యేక బృందం వారిని అదుపులోకి తీసుకుంది. పారిపోవడానికి ప్రయత్నించినప్పటికీ, పోలీసులు చాలా చాకచక్యంగా,రాజు సింగ్, సేవక్ సింగ్, సుర్దీప్ సింగ్ లను అరెస్ట్ చేశారు.

నిందితుల నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు:

1) 2.7 కిలోలు వెండి, 2) 17 గ్రాముల బంగారం, 3) 2500 నగదు 4) 1 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. 5) వీటితో పాటు దొంగతనానికి ఉపయోగించిన మరో మోటార్ సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. వారు షట్టర్ లిఫ్ట్ చేయడానికి వాడిన



రాడ్డును గుర్తుతెలియని ప్రదేశంలో పడవేసినారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ దొంగతనం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును కేవలం మూడు రోజుల్లో ఛేదించి నిందితులను పట్టుకోవటం జరిగింది. జిల్లా పోలీసులు ప్రజల రక్షణ కోసం కట్టుబడి ఉన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలుంటే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు న్యాయం చేస్తూ, నేరాలపై కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రజల సహకారం ఎంతో అవసరం. ఏవైనా అనుమానాస్పద చట్టవిరుద్ధ కార్యకలాపాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ఈ కేసు ఛేదన లో సిసి కామెరాలు ముఖ్య పాత్రను పోషించాయి కనుక అంధరు కూడా సిసి కామెరాలను అమార్చుకోవాలని జిల్లా ఎస్పి సూచించారు . ఈ కేసు చేదనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నూటికి నూరు శాతం రికవరీ చేసిన అధికారులైన CI B. గోవర్ధన్ రెడ్డి,లక్ష్మణ్ చందా SI G. శ్రీనివాస్,PCR SI ప్రదీప్ కుమార్,మామడ SI G.అశోక్, సిబ్బంది సందీప్, ప్రమోద్, జగన్ సింగ్, తిరుపతి, సుబాష్, సతీష్ రెడ్డి, సంతోష్, కిరణ్, గణేష్, వినోద్‌లను నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

## కూరగాయల బతుకమ్మతో స్వాగతం

ములుగు,జూలై17 :ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో గురువారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకలలో భాగంగా మహిళా సంఘాల సభ్యులు మంత్రి సీతక్కకు స్వాగతం పలికేందుకు వినూత్నంగా కూరగాయలతో బతుకమ్మలను పేర్చారు. అన్ని రకాల కూరగాయలతో కూడిన ఓ బతుకమ్మను మంత్రి సీతక్క తన తలపై పెట్టుకుని ముందుకు నడవసాగింది. అంతలోనే ఉన్నట్టుండి.. ఆ కూరగాయల బతుకమ్మ కూలిపోయింది. దీంతో కూరగాయలన్ని చెల్లాచెదురై పోయాయి. ఉన్న కూరగాయలను సర్దుకుని మంత్రి సీతక్క ముందుకు నడచింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# విద్యా భారతి పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**–పోతరాజుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..**



కుబీర్,జులై 17(విజన్ ఆంధ్ర): కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాలలో గురువారం ఆషాఢమాసం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు,విద్యార్థినిలు బోనాలను ఎత్తుకొని అమ్మావారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు,ఆనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు,పోతారాజుల ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పురం శెట్టి లింగయ్య మాట్లాడుతూ..తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని,ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు,బోనాల ఉత్సవాలు పల్లెల్లోనే కాకుండా,విదేశాల్లో సైతం వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతన్న, కరస్పాండెంట్ గంగా సింగ్, ఉపాధ్యాయులు సాయినాథ్ , భోజన్న, ప్రవీణ్, రాజు, దేవకి, కవిత, రాణి, శ్రీవిద్య, నందిని, పద్మ, సరోజన, గంగామణి, సరస్వతి,అస్మిత, నేహ, శృతిక,విద్యార్థిని,విద్యార్థులు,పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదాం

## ఎం ఎల్ ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జులై 17(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి):నిర్మల్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుదామని ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముందుగా ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. రైతులు పంట పొలాలకు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ. 32 లక్షలతో లైటింగ్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం పూర్తయితే గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు కొంత మేర ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని జౌళినాలా అభివృద్ధిలో భాగంగా రూ.46 లక్షలతో "క్రాస్ రెగ్యులేటర్ ఎస్కేప్ రెగ్యులేటర్" పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతిరాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జులై 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా జిల్లాకి 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకి నీటి వసతి ఉన్న రైతులను గుర్తించి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులను ఉపాధిహామిలో అర్హులైన రైతులను గుర్తించి పామ్ ఆయిల్ పంటపై అవగాహనా కల్పించాలని సూచించారు. భారతదేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, తదనుగుణంగా రైతులు అధునాతన పంటలను సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం తో పాటు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది అన్నారు. ఆయిల్ పామ్ పంటకు అనుబంధంగా ఇతర పంటలను కూడా పండించవచ్చునని అన్నారు. ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడి, తక్కువ ఎరువులు, తక్కువ కూలీలు అవసరమవ్వడమే కాకుండా, చీడపీడల ముప్పు కూడా తక్కువగా ఉండి, లాభాలు కూడా అధికంగానే ఉంటాయన్నారు. పంట ప్రారంభం నుంచి మూడు సంవత్సరాల పంట నిర్వహణకు అవసరమయ్యే అన్ని అంశాలలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. అధికారులంతా మండలాల వారీగా రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆదేశించారు. రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగు పై ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించే కార్యక్రమం చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు సహకారం అందివ్వాలని తెలిపారు.అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఉద్యాన దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇన్ చార్జి డిఆర్డివో శ్రీనివాస్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ప్రియునిక్ కంపెనీ డీజీఎం, క్షేత్రస్థాయి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

# తీరిన హై టెన్షన్ వైర్ల సమస్య

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలసి కృతజ్ఞతలు తెలిపిన చేగూర్ సీనియర్ నాయకుడు మంకల శ్రీశైలం.**

**– హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.**

నందిగామ:జులై 17(విజన్ ఆంధ్ర):చేగూరు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న విద్యుత్ హై టెన్షన్ వైర్ల సమస్యకు ఎట్టకేలకు ఎమ్మెల్యే చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందని చేగూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకల శ్రీశైలం తెలిపారు.విద్యుత్ వైర్ల సమస్యను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ప్రమాదకరమైన ఈ వైర్లను తొలగించారన్నారు.గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఈ వైర్ల వల్ల విద్యుదాఘాతాలు,అగ్ని ప్రమాదాల భయంతో కాలం వెళ్లదీశారని,ఇట్టి విషయాన్ని షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే చొరవ తీసుకుని,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ సహకారంతో విద్యుత్ అధికారులతో మరియు విద్యుత్ పనుల కాంట్రాక్టర్ తో సమన్వయం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించారని పేర్కొన్నారు.దీనితో చేగూరు ప్రజలకు సురక్షితమైన జీవనం సాధ్యమవుతుందని,గ్రామస్తుల తరపున షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను గురువారం క్యాంప్ కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోచేగుర్ గ్రామస్తులు ఆవులమంద శివశంకర్,ధరూర్ సతీష్ పటేల్, కావాలి భీమయ్య,గునుగుర్తి



రాజశేఖర్,కంచె రాజు,అన్నారం శివయ్య,మంకాల రవి,నల్లగాపు నరేందర్,బియ్యని రాజు,బలిజ శివ, కంచ వంశి,అన్నారం బన్ని,మంగలి నరేష్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా వైద్య శాఖ లో పయనమైన పల్వాన్ నూతనంగా ధనరాజ్ నియామకం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 1 7(విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లాలో వైద్య శాఖ శాఖలో జిల్లా అధికారిగా పనిచేసిన పల్వాన బదిలీపై వెళ్తున్నారు సిద్దిపేట జిల్లా కేంద్రంలో వైద్య శాఖలోపనిచేస్తున్న పలువురిపై కఠిన నిర్ణయాలు తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన తీరు ఉద్యోగులకు కంటతడి పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయనిచెప్పుకుంటున్నారు.సంబంధితకార్యాలయంలో ఆయనతో సహకరించే వారు ఉన్నారు ఉన్నారని వారి పైన కూడావేటువేస్తేబాగుంటుందని కొంతమంది ఉద్యోగులు అనుకుంటున్నారు వైద్యాధికారి సిద్దిపేట పట్టణంలో గల నిఫూ పేరుతోప్రైవేట్ ఆస్పత్రులపై కొరడా గులిపించి పెద్ద ఎత్తున వసూళ్ల పాలుపడ్డాడని ఆరోపణలు ఉన్నాయి సిద్దిపేటలో ఈ నోటా నోటా పలు ఆరోపణలు ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారు వైద్యాధికారి బదిలీ అన్నాడైన వార్త చాలామంది సంతోషంగా ఉందని చెప్పుకుంటున్నారు పనిచేస్తున్న అధికారిపై ఇటీవల భారీగా అవినీతి



కుంభకోణం పేరిట పలు మీడియాలో ప్రసారం.పలు ఫిర్యాదులతో స్పందించిన రాష్ట్ర వైద్యశాఖ. జిల్లా వైద్యాధికారిగా పనిచేస్తున్న పల్వాన్ బర్త్ డే సందర్భంగా సిద్దిపేట పట్టణంలో 24 జూన్ నెలలో ముస్తాబాద్ చౌరస్తాలో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర పి జె ఆర్ చౌరస్తా పుట్టినరోజు వేడుకలకు శుభాకాంక్షలు పట్టణంలో ప్లెక్సీలు వేయించుకున్న ఆరోపణలు కూడా ఉన్నాయని అనుకుంటున్నారు ఒక వైద్యాధికారిగా ఉండి పుట్టినరోజు శుభాకాంక్షలు వేడుకలను ప్లెక్సీల రూపంలో వేయించుకున్న ఘనతఈ అధికారికిదక్కిందనిపట్టణంలోనిప్రజలనుకుంటున్నారు అవినీతిఆరోపణలపై వైద్యాధికారిపై అధికారి పల్వాన్ కుమార్ పై వేటు విధించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ ఇతని స్థానంలో స్థానంలో కొవిత్త అధికారి సిద్దిపేట జిల్లా వైద్య శాఖ అధికారిగా ధనరాజు నియామకం ఉత్తర్వులుజారీచేసినరాష్ట్రవైద్య శాఖ.

# పాలిటెక్నిక్ ఫీజులను పెంచవద్దు

ఖమ్మం ఆర్సి ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర)భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం నగరం ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కేంద్రీలోని సుందరయ్య భవనంలో జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులపై రోజురోజుకు ఫీజులు భారం మోపుతుందని పాలిటెక్నిక్ విద్యార్థుల కౌన్సిలింగ్ ఫీజులను ఖరారు చేయలేదు కాబ్బటే ఇన్ని రోజుల కౌన్సిలింగ్ వాయిదా వేశామని చెప్పిన ప్రభుత్వం ఫీజులను పెంచే సీట్ల అలాట్మెంట్ చేయడం సిగ్గుచేటు అని ప్రభుత్వం ఒక్కసారిగా 14,900 నుండి 39,100 రూపాయల వరకు ఫీజులను పెంచి విద్యార్థులపై 161 భారం మోపడం దుర్మార్గపు చర్యగా ఎస్ఎఫ్ఐ భావిస్తోంది.రాష్ట్రంలో 2025 పాలిసెట్ పరీక్ష 80,949 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 28,996 మందికి ప్రభుత్వం సీట్లను అలాట్మెంట్ చేసింది. ప్రభుత్వం 1000 లోపు ర్యాంక్ వచ్చిన వారికి మాత్రమే పూర్తి రీయంబర్స్ మెంట్ చెల్లించి, మిగతా విద్యార్థులు 24,100 రూపాయలు వారే చెల్లించాలని నిర్ణయించడం పేద విద్యార్థులను వృతివిద్యకు దూరం చేయడమేన్నారు. ఎదవిద్యార్థులు ట్రిపుల్ ఐటిలో సీట్లు రానివారు, త్వరగా స్థిరపడి కుటుంబానికి భరోసాగా ఉండాలని అనుకునే వారు ఈ కోర్సుల్లో చేరతారు. పేదలపై ఒక్కేసారి ఇంత మొత్తంలో ఫీజులు పెంచిన ఏలా చదువులు కోనసాగిస్తారని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది? ప్రభుత్వం సూమారు 70 కోట్ల రూపాయల ప్రభుత్వం సంవత్సరానికి భరిస్తే విద్యార్థులు అంతా చదువుకునే అవకాశం ఉంది. కానీ ప్రభుత్వం విద్యార్థులే ప్రభుత్వం ఇచ్చే ఫీజుల కంటే ఎక్కువ చెల్లించాలని నిర్ణయిస్తే ఎలా చదువుతారని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది.ప్రభుత్వం ఫీజులను పెంచాలని 2024 అక్టోబర్ 24న జీ.వో.నెం: 38 ఇచ్చిందని దానిని ఇప్పుడు అమలు చేయడం అనే దాని పేరుతో ప్రస్తుతం పాలిటెక్నిక్ 3వ సంవత్సరం చదువుతున్న వారిపై కూడా ఈభారం పడుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం అనే కాంగ్రెస్ ఫీజులను పెంచి, ఉన్న బకాయిలు విడుదల చేయకపోతే ఏలా ప్రజా ప్రభుత్వం అవంతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యలో పేదలకు అందుబాటులో లేకుండా చేసే కుట్రలను తిప్పికొట్టాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు పిలుపునిస్తుంది. తక్షణమే ఫీజులను తగ్గించాలని అందరి ఫీజును ప్రభుత్వం భరించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజు నగర నాయకులు త్రినాథ్, లోకేష్, మనోజ్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# హామీలను నెరవేర్చాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

ఖమ్మం ఆర్ సి ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర)ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం దగ్గర నుండి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనను ప్లే కార్డతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేసుకుంటూ జడ్పీ సెంటర్ వరకు నిర్వహించారు . అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు . ఈ సందర్భంగా టియుజెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా? బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలియైనారు , మలి దశలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు , శారీరకంగా , వృత్తి రిత్యా ఆర్థిక పరంగా అన్ని రకాలుగా నష్టపోయారని అన్నారు . ఇప్పటి ప్రభుత్వమైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు . పది సంవత్సరాల బి.ఆర్.యస్ పాలన ఉద్యమకారులు ఆశలను వమ్ము చేసింది . తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు , అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామిలు నేరవేర్చుతారనీ , కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం లోకి తీసుకుని వస్తే అనాటి నుండి హామీలు అమలు చేస్తారని శ్రీమతి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నాము . కానీ మీరు ఫ్యూచర్



సిటీ , మూసీ సుందరీకరణ , రీజనల్ రింగ్ రోడ్డు , 6 గార్యంటీలు అందాల పోటీలంటూ వేలకోట్లు కేటాయిస్తున్నారు . సంవత్సరాల తరబడి నిత్యం రోడ్ల మీదకెక్కి ఉద్యమాలు చేసి , ఒంటి మీద పెట్రోల్ పోసుకొని , నిప్పంటించుకోని , ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు , ఉద్యమకారులకు కొంతైనా న్యాయం చేశారా ? కే.సి.ఆర్ కుటుంబం అవసరం లేని , ఉపయోగం లేని ప్రాజెక్ట్ పేరుతో కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారు . మీరూ ఆ బాటలోనే నడవద్దనీ , తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఈ క్రింది డిమాండ్లను నిరవేర్చాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా ఉద్యమకారుల తరుపున కోరారు . మీరు మ్యానిఫెస్టో పెట్టిన డిమాండ్స్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపుకార్డులు జారీ చేయాలి , తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 30 వేల రూపాయల పెన్షన్ , తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్పాసులు మరియు హెల్త్ కార్డులు , ప్రభుత్వ పథకాలలో మరియు ఉద్యోగాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి , తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రీయాశీలకంగా పని చేసిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబల రామారావు , జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ , అంగిడి బిక్షం , ఎస్కే ఫక్రుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన కోట మైసమ్మ జాతర వేలం

**బహిరంగ వేలంలో పెరిగిన జాతర వేలం**

**మూడు లక్షలకు పైగా పెరిగిన ఆదాయం...**

**వాయిదా పడిన కొబ్బరికాయలు పూజా సామాగ్రి వేలం**

కారేపల్లి,జూలై 17 (విజన్ ఆంధ్ర)దసరా సందర్భంగా కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించు జాతర మహోత్సవంలో వివిధ రకాల లైసెన్సులు పొందుటకు సంబంధించి గురువారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలు ప్రశాంతంగా ముగిసాయి.కొబ్బరికాయల వేలం పాటలు వాయిదా పడగా మరో ఐదు అంశాలకు సంబంధించి నిర్వహించిన వేలం పాటలలో గత సంవత్సరం కంటే మూడు లక్షల కు పైగా ఆదాయం లభించింది.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ అమ్మవారి దసరా సందర్భంగా నిర్వహించే జాతరలో దుకాణాల ఏర్పాటు చేసుకునేందుకు ఆలయ ఆవరణలో గురువారం దేవాదాయ సిబ్బంది బహిరంగ వేలం నిర్వహించారు.ఆలయ ఈవో వేణుగోపాల చార్యులు అధ్యక్షతన బహిరంగ వేలం పాటలు నిర్వహించారు.దసరా సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ ఆరవ తేదీ వరకు 11 రోజులు జరిగే జాతర మహోత్సవంలో వివిధ రకాల లైసెన్సులు పొందుటకు ఆసక్తి గలవారు పాల్గొనాలని దేవాదాయశాఖ ప్రకటన నేపథ్యంలో పలువురు ఉత్సాహవంతులు బహిరంగ వేలంలో పాల్గొనేందుకు వచ్చారు.కాగా వేలంలో మిఠాయిలు అమ్ముకునే లైసెన్స్ హక్కులు లక్ష 42 వేల రూపాయలకు గత సంవత్సరం ఆదాయం రాగా ఈ సంవత్సరం నన్నె బోయిన మల్లయ్య రెండు లక్షల పదివేల రూపాయలకు పాడారు.కొబ్బరి చిప్పలు గత సంవత్సరం 64 వేల రూపాయలకు పాడగా



ఈ సంవత్సరం 1లక్ష 81 వేల రూపాయలు కి త్రిమూర్తులు దక్కించుకున్నారు.ఐస్ క్రీములు అమ్ముకొని లైసెన్స్ హక్కు గత సంవత్సరం 30 వేలకు వేలం జరగగా ఈ సంవత్సరం 36,500 కు బి.లక్ష్మీ దక్కించుకున్నారు.పుట్నాలు,పేలాలు అమ్ముకొనుటకు గత సంవత్సరం 41 వేల రూపాయలు బహిరంగ వేలంలో పాడగా ఈ సంవత్సరం 72 వేల రూపాయలకు నాగరాజు కైవసం చేసుకున్నారు.లడ్డు పులిహారలకు సంబంధించి గత సంవత్సరం 81 వేల రూపాయలకు వేలం జరగగా ఈ సంవత్సరం 1 లక్ష 51 వేల రూపాయలకు రంజిత్ కైవసం చేసుకున్నారు.మిగిలిన కొబ్బరికాయలు పూజా సామాగ్రి లైసెన్స్ హక్కుల కోసం ఎవరు ముందుకు రాకపోవడంతో అధికారులు వాయిదా వేశారు. వీటికి సంబంధించిన వేలాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పర్సా ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామారావు, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి వి.ఎల్.వి వెంకట్రావు,కోట మైసమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి కొండ కింది వేణుగోపాల చార్యులు,జూనియర్ అసిస్టెంట్ పగడాల మోహనకృష్ణ,పర్సా లలిత్ సాయికుమార్,ఆలయ పూజారి కైలాస్ శర్మ, కార్యదర్శి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో టెన్ పర్సెంట్ భూములను పరిరక్షించాలి

**నాలుగు ఎకరాల పైన భూమి వివిధ వెంచర్లలో గుర్తించాం**

**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

నిజామాబాద్ జులై17:(విజన్ ఆంధ్ర )ఆర్మూర్ లోని లేఅవుట్లలో వదిలిన పది పర్సెంట్ భూములను పరిరక్షించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అన్నారు.గురువారం నాడు ఆర్మూర్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పది పర్సెంట్ భూములను పరిశీలించి వాటి హద్దులు గుర్తించాలని,కబ్జా అయిన భూములు, అన్యాక్రాంతం అయినా భూముల లో హద్దులు గుర్తించి బోర్డ్ పెట్టాలని మొత్తం 4ఎకరాల పైన భూమి వివిధ వెంచర్లలో గుర్తించాం అని వాటిలో చెట్లు నాటాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు,అనంతరం మామిడిపల్లి లోఅర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను పరిశీలించారు నాణ్యత తో కట్టడాలు చేయాలని , పేర్కిట్ విశాఖ కాలనిలో ఇరిగేషన్ భూముల హద్దులు గుర్తించాలని అధికారులు సమన్వయంతో పని చేయాలని అసైన్డ్ భూములలో కట్టడాలకు పర్మిషన్ ఇవ్వకుండా ఉండాలని ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కాలనీవాసులదేనని అన్నాడు ,గుండ్ల చెరువు సుందరీకరణ పనులను పరిశీలించరూ వినాయక విగ్రహాలు నిమజ్జనం సందర్భంలో విగ్రహాలు లోపలకు రావడం కష్టం అవుతుంది అని వెడల్పు చేయాలని అధికారులకు చెప్పారు,గత ప్రభుత్వం లో మినీ ట్యాంక్ బండ్ మంజూరు కావడం జరిగిందని ఏ ప్రభుత్వం అయినా ప్రజలకు మంచి చేయాలని చూస్తుందని రాజకీయం అవసరం లేదని కేవలం ఎన్నికల వరకు మాత్రమే రాజకీయమని అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, బిజెపి సీనియర్ నాయకులు కలిగోడు గంగాధర్, చిన్నారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

కారేపల్లిజూలై 17 (విజన్ ఆంధ్ర)సింగరేణి మండలంలోని సీతారాంపురంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు,కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు ఒక సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చరణ్, గుండ్ల జగన్నాథం,సుడిగాలి ఉపేందర్,సుడిగాలి విష్ణు,సురేందర్ రెడ్డి,అజ్మీర్య ఈరియా,చావా శ్రీను,ఉప్పునూరి పద్మ, పొట్లకాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జల్సాలకు మరిగి....దొంగలుగా మారి
## వరుస చోరీల దొంగల పట్టివేత



నిర్మల్ జులై 17( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి)జల్సాలకు మరిగి, వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న మహారాష్ట్రకు చెందిన ముగ్గురిని నిర్మల్ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ జానకి షర్మిల వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని ఉమ్రికి చెందిన రాజు సింగ్ మోహన్ సింగ్ భవారి, సేవక్ సింగ్ రఘుబీర్ సింగ్, సుర్దీప్ సింగ్ జూని లు బంధువులు. మద్యానికి, జల్సాలకు బానిసలుగా మారిన వీళ్లు కూలీ పనులు చేస్తున్నారు. ఐతే వచ్చిన డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం లక్ష్మణ చాంద మండలం కనకాపూర్ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ పెట్రోల్ బంక్ సమీపంలోని ఒక ఇంటి ముందున్న బైక్‌ను దొంగిలించారు. అదే గ్రామంలోని నగల దుకాణానికి వెళ్లి తాళాలు పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం చేశారు. తిరిగి తమ స్వస్థలం ఉమ్రికి తిరిగి వెళుతూ కల్లూరులో రెండు దుకాణాల్లో దొంగతనానికి పాల్పడ్డారు. వరుస దొంగతనాల నేపథ్యంలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.నిందితులు నిర్మల్లో ఆభరణాలను అమ్మేందుకు వచ్చిన సమాచారంతో అప్రమత్తమైన ప్రత్యేక బృందం వారిని అదుపులోకి తీసుకుంది.నిందితుల నుండి 2.7 కిలోల వెండి, 17 గ్రాముల బంగారం, రూ.2500 నగదు, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సి ఐ గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ చంద ఎస్ ఐ శ్రీనివాస్, ప్రదీప్ కుమార్,మామడ ఎస్సై అశోక్, సిబ్బంది సందీప్, ప్రమోద్, జగన్ సింగ్, తిరుపతి, సుబాష్, సతీష్ రెడ్డి, సంతోష్, కిరణ్, గణేష్, వినోద్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక గా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 17 తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి , ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతను స్వయంగా పరిశీలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రాత్రివేళలలో వైద్య సదుపాయాలు అందడంలేదని తెలిసి, హాజరు పట్టికలు పరిశీలించి, స్టాఫ్ నర్స్‌లు, వైద్యులు ఎంతమంది విధుల్లో ఉన్నారో ఆరా తీశారు. గవర్నమెంట్ హాస్పిటల్ నాగర్‌కర్నూల్‌కు డిప్యూటేషన్ పై ఉన్న డాక్టర్ల గురించి, రాత్రి ఒక్క నర్సు మాత్రమే విధుల్లో ఉండటం వంటి విషయాలను తెలుసుకొని, తక్షణమే డిఎంహెచ్వోతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన సిబ్బందిని నియమించాలంటూ స్పష్టం చేశారు"శ్రీశైలం హైవే పక్కన ఉన్న హాస్పిటల్‌లో 24 గంటల వైద్య సదుపాయం ఉండాలి. ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం అంత కృషి చేస్తున్న సమయంలో, సిబ్బంది నిర్లక్ష్యం సహించదు," అని డా. రాజేష్ రెడ్డి గారు సూచించారు. ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తిగా నిబద్ధతతో వ్యవహరిస్తూ, అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు గ, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ జంగయ్య ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ , మాజీ ఎంపీపీ బండా పర్వతాలు , వెంకటయ్య గౌ డ్, ఏ తిరుపతయ్య యాదయ్య ఎస్ బాల గౌడ్ తెల్కపల్లి మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందులతో నాణ్యమైన చికిత్స లభ్యం

### మున్సిపల్ కమిషన్ సునీతా రెడ్డి
### షాద్ నగర్ లో తెలంగాణ జనరిక్ ఫార్మసీ ప్రారంభం

రంగారెడ్డి బ్యూరో, జూలై 17(విజన్ ఆంధ్ర):జనరిక్ మందులు బ్రాండెడ్ మందుల వలెనే చురుకుగా పని చేస్తాయని షాద్ నగర్ మున్సిపల్ కమిషన్ సునీత అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని రామకృష్ణ థియేటర్ పక్కన, కుంట బడి స్కూల్ లైన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ జనరిక్ ఫార్మసీ మందుల దుకాణంను షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు కమిషనర్ ను పూలమాల శాలువా తో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... జనరిక్ ఔషధాలను ప్రభుత్వం ఆమోదించిన తర్వాతే మార్కెట్‌లోకి వస్తాయని, వాటి భద్రత, నాణ్యత, సమర్థత బ్రాండెడ్ మందులతో సమానంగా ఉంటాయని అన్నారు. బ్రాండెడ్ మందుల ధరల కంటే జనరిక్ మందుల ధరలు తక్కువగా ఉంటాయని, ఇవి ప్రజలకు ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకువస్తాయన్నారు. అదేవిధంగా నాణ్యమైన మందులను అందజేసి ప్రజల ఆదరణ పొందాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. జనరిక్ ఫార్మసీ ప్రారంభోత్సవంలో బీసీ సేన నియోజకవర్గం మహిళా నాయకురాలు వరలక్ష్మి, బీసీ సేన నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్, మహిళ ప్రధాన కార్యదర్శి సౌజన్య, సహాయ కార్యదర్శి వసంత తదితరులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరం

**– నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి**



వనపర్తి జిల్లా జూలై 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరమని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సిఎస్ఆర్ లో భాగంగా ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ లైబ్రరీ ఒక వరమని అన్నారు. ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని విషయాలను ఆన్లైన్ క్లాసెస్ ద్వారా వినవచ్చని చెప్పారు. అంతేకాకుండా, ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని విషయాలు కూడా డిజిటల్ లైబ్రరీలో మిళితమై ఉన్నాయని వాటిని గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో తాగునీటి సమస్య గురించి విద్యార్థులు ప్రస్తావించగా ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మెగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తి లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# 75 కోట్లతో డబల్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పరిగి, జులై 17(విజన్ ఆంధ్ర ): పరిగి నియోజకవర్గ పరిధిలోని దోమ మండలం దాదాపూర్ గ్రామం వద్ద గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు డబల్ రోడ్డు పనులను డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగతంలో 2014లో ఎమ్మెల్యే గా ఉన్నపుడు సింగిల్ రోడ్డును ప్రస్తుతం డబుల్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రూ.75 కోట్లతో డబుల్ రోడ్డు పనులను గడిసింగాపూర్ నుండి రంగారెడ్డి పల్లి వరకు డబుల్ రోడ్డు పనులను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో హామ్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి బిటి రోడ్డు వేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గానికి ప్రధాన రహదారులు అయినటువంటి పరిగి,షాద్నగర్,వికారాబాద్ రోడ్లను 4 లైన్ల రోడ్లు గా అభివృధి చేస్తున్నామని తెలిపారు.రాబోయేకాలంలో ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తామని తెలిపారు. పరిగి నియోజకవర్గం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు రోడ్డును మంజూరు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.మన్నెగూడ నుండి అప్పా జంక్షన్ వరకు మంజూరు అయిన రోడ్డు కొన్ని కేసులు ఉండడం వల్ల పనులు ఆగి ఉన్నాయని త్వరలో వాటిని పరిష్కరించి రోడ్డు పనులను ప్రారంభిస్తాం అని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లను 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఇప్పటికే వేయడం జరిగింది అని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 లక్షల ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్సు, 500 కే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు , రైతు భరోసా, రైతు రుణమాఫీ మరియు రేషన్ కార్డులు 5143 మందికి నియోజకవర్గం లో ఇవ్వడం జరుగుతుందన్నారు. 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికే నియోజకవర్గంలో నిర్మాణ దశల్లో ఉందని రాబోయే నెల రెండు నెలలో మరో 3500 ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. మంచి వైద్యం విద్య అందించాలి అనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలని,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పిఎసియస్ చైర్మన్ యాదవ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ కుమార్,మహిళ సమైక్య అధ్యక్షురాలు అనసూజమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి,శాంత్ కుమార్,బద్రి,డీసీసీ ఉపాధ్యక్షుడు రాములు నాయక్,కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,బంగ్లా యాదయ్య, బాల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రమేష్ గౌడ్,గ్రామ అధ్యక్షుడు శేఖర్,కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్,రవి నాయక్,చందర్,గురు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో భాగంగా విద్యార్థినీలతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

### మండల కేంద్రంలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 17తెలకపల్లి మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి వనమహోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మన ప్రియతమ నాయకులు, ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్వకుర్తి రోడ్డులో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పునాదులు వేశారు.అంతేకాకుండా, మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం సమీపంలో నూతనంగా మంజూరైన డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పథంలో మరో అడుగు వేసారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో భరోసాగా అండగా ఉన్నాయని పలువురు ప్రజలే తమ బాధలు పోయి ప్రజాపాలనలో సంతోషకరమైన జీవన విధానం కొనసాగిస్తున్నామని అంటున్నారని ఆయన తెలిపారు 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు లేవు సన్న బియ్యం లేవు సంక్షేమ పథకాలు లేవు వేరే వాళ్ళు లేవు నానా ఇబ్బందుల గురవుతున్నటువంటి రైతందానికి పేద ప్రజలకు కాంగ్రెస్



ప్రభుత్వం ఎంతగానో అండగా ఉందని పలు గ్రామాల్లో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తా ఉన్నారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వి రమణ రావు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాజీ సర్పంచ్ ఎస్ బాలగౌడ్ వెంకటయ్య గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు ఏ తిరుపతయ్య సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరులి**

**అర్హులందరికీ రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యంలి**

**సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులులి**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి.**



సత్తుపల్లి ఆర్ సి , జూలై -17( విజన్ ఆంధ్ర)మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీతో పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ంత్రివర్యులు, గురువారం సత్తుపల్లి లోని రాణి ఈవెంట్ ఫంక్షన్ హాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా లిమంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి చాలా సంతోషంగా ఉందని, కదం తొక్కి, పెద్దఎత్తున మహిళలు సంబరాలకు వచ్చారని, అందరి దీవెనలు, ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలలు పూర్తి చేసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆరా కొరా మంచి పనులను కొనసాగిస్తూ, ప్రజల కోరికలు తీరుస్తూ, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని, ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, మహిళల కోసం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ లబ్దిని 10 లక్షలకు పెంచామని మంత్రి అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా, రైస్ మిల్లుల నిర్వహణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు మహిళల ద్వారానే చేపడుతున్నట్లు, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల మహిళా కమిటీలచే చేపడుతున్నట్లు అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం కల్పిస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో లిసత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ,లి ద్వాక్రా గ్రూపుల నిర్మాణం గత ఇందిరమ్మ హయాంలోనే జరిగిందన్నారు. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారన్నారు. ఒకప్పుడు ఆడవారు ఇంటికే పరిమితమయ్యేవారని, రాను రాను గత అంధకారం నుండి ఇప్పుడు వెలుగు లోకి వచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది మహిళా సభ్యులు మహిళా గ్రూపుల్లో ఉండగా, కోటి మందికి చేర్చి, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ముందుకు వెళుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సత్తుపల్లి నియోజకవర్గంలో 2200 క్రొత్త రేషన్ కార్డులు, 12 వేలకు పైగా రేషన్ కార్డుల్లో క్రొత్త సభ్యుల చేర్పు, కార్డులో ప్రతి సభ్యునికి 6 కిలోల సన్నబియ్యం, రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు కనీస మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, సత్తుపల్లి కి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు సోలార్ యూనిట్, ఆర్.టి.సి. అద్దె బస్సులు, స్త్రీ టీ లు, షీరాక్స్ సెంటర్లు ఇచ్చినట్లు, త్వరలో రైస్ మిల్లులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంకనూ మహిళా సంఘాల్లో నమోదు కాని వారుంటే వెంటనే కావాలన్నారు. ప్రభుత్వం 15–19 సంవత్సరాల వయస్సు, 65 సంవత్సరాలు దాటిన, దివ్యా%శీ%గులకు ప్రత్యేక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. మహిళలు ముందుకు వస్తే ఎక్కని ఎత్తు లేదని, అందుకొని అవకాశం లేదని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి జిల్లాలో ఆర్టీసీ బస్సులు, మహిళా మార్ట్, డెయిరీ షెడ్డులు, చాలా యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇదంతా మహిళల పొదుపుతోనే సాధ్యమైందని అన్నారు. ఒక మహిళను చదివిస్తే ఒక కుటుంబం, తరం బాగు పడుతుందని, అదే ఒక పురుషుణ్ణి చదివిస్తే, అతను మాత్రమే బాగుపడతాడని అన్నారు. ఒక మహిళ చేతిలో డబ్బు అందితే, అది అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పుడు మహిళలు ఇన్వెస్టర్ స్థాయికి వెళ్లారని, కుటుంబాలు బాగుపడాలని, పిల్లలు బాగా ఎదగాలని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అశ్విని మాట్లాడుతూ, తాను డబల్ బెడ్ రూమ్ కు అన్ని అర్హతలు కల్గివున్నానని, గత ప్రభుత్వంలో ఎన్నో సార్లు జాబితా లో మొదటగా తన పేరు వచ్చిన, తుది జాబితాలో తన పేరు ఉండేది కాదని అన్నారు. ఎవ్వరిని అడిగిన సమాధానం ఉండేది కాదని, స్వంత ఇల్లు లేక, కిరాయి ఇంట్లో, కొద్దిపాటి సంపాదనతో ఎన్నో ఇబ్బందులు పడ్డానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాగానే, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, బేస్మెంట్ లెవల్ నిర్మాణం పూర్తి కాగానే, మొదటి విడత డబ్బులు పడ్డాయని, చాలా సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.మరో లబ్దిదారు మర్లపాడు గ్రామం నుండి కుమారి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం లో వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘ సభ్యులకు భీమా, ప్రమాద భీమా కల్పించిందని తెలిపారు. ఇంతకుముందు తన దగ్గర ఏమీ లేవని, ఇప్పుడు ఇద్దరమ్మాయిలను బాగా చదివించి, పెళ్లిళ్లు చేసినట్లు, అమ్మాయిని అమెరికా పంపినట్లు సంతోషంగా తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 45 మంది సభ్యులకు గాను రూ. 46.87 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద ఇద్దరు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 20 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో జయశ్రీ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సత్తుపల్లి నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు సందర్భంగా వాటర్ బాటిల్స్ పంపిణీ

పరిగి, జులై 17(విజన్ ఆంధ్ర ): దోమ మండలం పాలెపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ప్రతాప్ గౌడ్, శ్రీజ దంపతుల కుమారుడు వేదాన్ష్ గౌడ్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అనంతరం న్యాయవాది ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకు గాను వాటర్ బాటిల్స్ అందించామన్నారు. ఎదుటి వారికి సహాయం చేయడంలో ఉన్న



ఆనందం వెలకట్టలేనిదన్నారు. అందుకే తమ వంతుగా ఈ చిన్న సహాయం చేశామన్నారు. 60 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ఇలా సహాయం చేయడం సంతోషకరం అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, నర్సిములు గ్రామస్తులు లక్ష్మయ్య, ప్రవీణ్, మణికంఠ, చందు, మహేష్, నాగరిగారి నర్సిములు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### జన్మదినం సందర్భంగా మొక్కను నాటిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



రంగారెడ్డి బ్యూరో, జూలై 17(విజన్ ఆంధ్ర):ప్రతి ఒక్కరూ మొక్కలను నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి అని తన జన్మదినం సందర్భంగా ఒక మొక్కను నాటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరి విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. షాద్ నగర్ పట్టణంలోని విష్ణువర్ధన్ రెడ్డి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విష్ణువర్ధన్ రెడ్డి ని షాలువాలతో, బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తన జన్మదినం సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ కార్యాలయం ఆవరణలో ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, పసుల నర్సింహా యాదవ్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, వివిధ మండలాల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, ఎదిర రాజు, అత్తాపురం మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, బలవంత్ రెడ్డి, చెట్ల వెంకటేష్, మిద్దె గణేష్, ఋషికేష్, బాల్ రెడ్డి, కుడుముల బాలరాజ్, బోయ అశోక్, రంగన్న గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, ఇస్నాతి గంగాదర్, అనెమోని కృష్ణ యాదవ్ వివిధ మండలాల నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

## రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏనుగు నరసింహ రెడ్డి

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా ఏనుగు నరసింహ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని మర్యాద పూర్వకంగా కలిశారు.జూన్ 30 న రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్.మోహన్ రావు పదవీ విరమణ చెందడం తో స్పెషల్ కలెక్టర్(LA )మధు సూదన్ నాయక్ రెవెన్యూ అదనపు కలెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు,సెక్షన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు

# మహిళలను ఆర్థికంగా,ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరా మహిళా శక్తి సంబరాల్లోలి పాల్గొన్న ఎం.ఎల్. ఏ .జి.మధు సూధన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్,(విజన్ ఆంధ్ర) మహిళా సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా,ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.గురువారం దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రం లోని శ్రీనివాస పంక్షన్ హాల్ లో దేవరకద్ర,సి.సి.కుంట, కౌకుంట్ల , అడ్డాకుల, మూసాపేట ,భూతప్పూర్ ఆరు మండలాలకు చెందిన మండల సమాఖ్య,గ్రామ సమాఖ్య ,మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలోలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు..దేశ ప్రధానిగా పని చేసిన ఉక్కు మహిళా ఇందిరా గాంధీ మహిళలకు ఆదర్శం అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో భూ సంస్కరణలు,బ్యాంకులు జాతీయా కరణ తో పాటు గరిభీ హటావో తో నినాదంతో ఎన్నో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందిరా గాంధీ ఆదర్శాల కనుగుణంగా ప్రజా ప్రభుత్వం మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతుందని అన్నారు.ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు.నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు మహిళల పేరు మీద ఇంటి మంజూరు చేసినట్లు తెలిపారు.గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.అర్.ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. ఉచిత బస్ ప్రయాణమే కాకుండా. మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి వారిని, ఆ బస్సులకు ఓనర్లుగా చేసి మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాం.జిల్లాలో సి.సి.కుంట , అడ్డాకుల,,భూతప్పూర్ మండలాల మహిళలకు బస్సులు కొనుగోలు చేసి ఆర్.టి.సి.కి అద్దె కు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లు కుట్టే



కాంట్రాక్ట్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశు వుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించాం. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పించి, రుణాలను మహిళా సంఘాలకు అందిస్తున్నట్లు తెలిపారు.మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులు విక్రయించేందుకు హైదరాబాద్ శిల్పారామంలో 3 ఎకరాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అంతేకాక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని... మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నాం. మహిళలను వంటగదికే పరిమితం కాకుండారాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నాం. పెద్దపెద్ద కార్పొరేట్లకే పరిమితమైన పరిమితం అయిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాలకు అప్పగించాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దన్నగా ఉంటూ అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారు. ఈ ఐదేళ్ల పాలనలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది,. 10 సంవత్సరాలు పరిపాలించిన బి.అర్.ఎస్.మహిళా సంఘాలను పట్టించుకోలేదని అన్నారు.200 యూనిట్ లు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా కరెంట్ అంద చేస్తున్నట్లు,దేవరకద్ర నియోజకవర్గంలో 63 వేల కుటుంబాలకు గాను 43 వేల కుటుంబాలకు ఒక కోటి 26 లక్షలు బిల్లు ప్రభుత్వం భరించి ఉచితంగా 200 యూనిట్ ల వరకు అంద చేసినట్లు తెలిపారు ప్రజా ప్రభుత్వం మనదనిది అన్నారు.అంతేకాక ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 కే సిలిండర్, 10 లక్షల, ఆరోగ్యశ్రీ రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం, తెలంగాణ మహిళలు..మహిళ సాధికారతలో దేశానికి ఆదర్శంగా నిలవాలి, ఇతర రాష్ట్రాలన్నీ మన రాష్ట్రం నుంచి ప్రేరణ పొందేలా రూపొందిస్తున్న ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాలు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలి అన్నారు. విద్య,వైద్యం కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు,దేవరకద్ర నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని,నియోజకవర్గం లో అనేక కొత్త ఆసుపత్రుల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.సంవత్సరం లోగా దేవరకద్ర నియోజకవర్గంలో ఆసుపత్రులలో అన్ని వసతులు కల్పించి వైద్య సేవలు మరింత అందుబాటులో కి రానున్నట్లు తెలిపారు.దేవరకద్ర లో డిగ్రీ కాలేజీ తీసుకు వచ్చినట్లు,త్వరలో భవనం నిర్మాణం చేయనున్నట్లు ,తెలిపారు.ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.దేవరకద్ర నియోజకవర్గంలో 200 కోట్ల రూ.లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ మంజూరు చేసి నిర్మాణం జరుగుతున్నట్లుతెలిపారుజిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఇటీవలే అధ్యక్ష,కార్యదర్శులు,కార్యవర్గం ఎన్నిక పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.మహిళా సంఘాలు చురుగ్గా పని చేయాలని అన్నారు.కుటుంబం బాగు తో పాటు,ఊరు,మండలం,నియోజకవర్గం బాగు,అభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలని అన్నారు.మహిళా శక్తి ద్వారా గత సంవత్సరం నుండి మహిళా శక్తిక్యాంటీన్ లు, బ్యాంక్ లింకేజీ,స్త్రీ నిధి రుణం,పౌల్ట్రీ ఫాం, సోలార్ పవర్ ప్లాంట్ లు,గోదాం లు నిర్మాణం,పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసి వారి ఆర్థిక వృద్ధి చేయనున్నట్లు తెలిపారు.అంగన్ వాడి కేంద్రాలు,సబ్ సెంటర్ ఆసుపత్రులు,పాఠశాలల్లో కూడా మహిళా సంఘాలు బాగా నిర్వహించేలా చూడాలని అన్నారు.మహిళలు అనుకుంటే చేయ లేనిది ఏది లేదని,జిల్లాను మహిళా శక్తి కార్యక్రమంలో ముందు వరుసలో ఉ ంచాలని అన్నారు. లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లి మాట్లాడుతూ మహిళా సంఘాలు బ్యాంక్ లింకేజి రుణాలు తీసుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.తదనంతరం మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ కి ఇచ్చిన మూడు అద్దె బస్సుల గాను వచ్చిన ఆదాయం మూడు మండల మహిళా సమా ఖ్యలకు 2,08,404 రూ.లు, చెక్ ను,2487 సంఘాలకు వడ్డీ లేని రుణాలు 2,78,28,795 రూ. ల చెక్ ను,బ్యాంక్ లింకేజీ కింద 25.50 కోట్ల రూ.ల చెక్ ను, లోన్ భీమా కింద 31 మంది సభ్యులకు 18,09,047 రూ లు చెక్కునుస్వయం సహాయక మహిళ సంఘాలకు అంద చేశారు..కార్యక్రమం లో స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ విజయ గాథలు తెలిపారుతొలుత కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ పాటలతో అలరించారు. ఈ సమావేశం లో డి.అర్.డి. ఓ నర్సింహులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా సహకార అధికారి శంకరాచారి,మండల ప్రత్యేక అధికారులు,ఎం.పి.డి. ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానాన్ని పెంపొందించే సాధనాలు వార్తాపత్రికలు

### ఎస్. వి. సూర్యనారాయణ

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర)ప్రజల విజ్ఞానాన్ని పెంపొందించే సాధనాలు వార్తాపత్రికలని సీనియర్ జర్నలిస్ట్ యస్వీసూర్యనారాయణ అన్నారు. ఇల్లెందులోని రాజ్ ప్రింటర్స్లో గురువారం "ప్రజలు- వార్తాపత్రికలు" అనుఅంశంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో వార్తాపత్రికల పాత్రఅమూల్యమని, సమాజ సేవలో పత్రికల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. సమాజంలోని వివిధ రంగాలకుచెందిన ప్రజలు దేశంలోను, రాష్ట్రంలోను జరుగుతున్న సంఘటనలను, విశేషాలను పత్రికల ద్వారాతెలుసుకుంటున్నారని, పత్రికలు ప్రజలకు విశిష్టమైన సేవలందిస్తున్నాయని అన్నారు. వార్తాపత్రికలుసమకాలీన సామాజిక పరిస్థితులపై ఎన్నో వ్యాసాలను, మేధావుల అభిప్రాయాలను ప్రచురిస్తూ ప్రజల్లోఅవగాహన కలిగిస్తున్నాయని ప్రశంసించారు. వార్తాపత్రికలను చదవటం వలన ఎన్నోప్రయోజనాలున్నాయని, దేశవ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను తెలుసుకోవడమే కాకుండా సామాజిక,రాజకీయ, ఆర్థిక, విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలకు చెందిన అనేక విషయాలపట్ల ప్రజలకుచక్కటి అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినప్పటికీప్రింట్ మీడియాలో గల దినపత్రికలకు ప్రజల్లో ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుందని ఆయన అభిప్రాయంవ్యక్తం చేసారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న విజ్ఞానాన్ని, పరిశోధనాత్మక విషయాలను పత్రికలుప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాయని అన్నారు. ఒక విషయాన్ని ఎలా వ్రాయాలో పత్రికలను బాగాచదివేవారికి తెలుస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరంతరం ప్రజలను జాగృతపరచే పత్రికల పాత్రవిలువ కట్టలేనిదని ఆయన స్పష్టం చేసారు. విద్యార్థులు తమ భాషా పరిజ్ఞానాన్ని




పెంపొందించుకోవడానికివార్తాపత్రికలు ఎంతగానో ఉపకరిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చర్చాగోష్ఠికి అధ్యక్షత వహించినరాజ్ ప్రింటర్స్ అధినేత సిహెచ్. వినోద్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులువిద్యార్థి దశనుంచే పత్రికల పట్ల శ్రద్ధ కలిగించాలని కోరారు. సమాజంలోని వివిధ సమస్యలపై పత్రికలలోచక్కటి విశ్లేషణలు వస్తుంటాయని, అవి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఏ కారణంచేతనైనాఒకరోజు పత్రిక రాకపోయినా, ఆలస్యంగా వచ్చినా పాఠకులు అసంతృప్తి చెందుతారని దానినిబట్టిదినపత్రికల ప్రాధాన్యతను గుర్తించవచ్చునని ఆయన అన్నారు. ఈ రోజుల్లో ఏదైన దినపత్రిక వెల ఒకకప్పు చాయ్కంటే తక్కువేనని అన్నారు. పత్రికలు పత్రికా సంస్థ నుండి పాఠకుల చేతుల్లోకి రావటానికిఎంతోమంది కృషి ఉంటుందని అన్నారు. విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి పత్రికలనుసద్వినియోగపరచుకోవాలని ఆయన సూచించారు.ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న వార్తాపత్రికలను రానున్న కాలంలో ప్రజలు విశేషంగా ఆదరించాలని, పాఠకుల సంఖ్య కూడా గణనీయంగా పెరగాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎల్వీఆర్ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయం

### మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, మెచ్చా

సత్తుపల్లి. జూలై. 17.(విజన్ ఆంధ్ర) మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్వీఆర్ హాస్పిటల్ సేవలు అద్భుతం అని మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. చిన్నపిల్లల వైద్య సేవ విభాగం ప్రారంభించిన అనంతరం వెంకట వీరయ్య మాట్లాడుతూ వాసు పెద్ద కుమారుడు రామ్ సాయి, లక్ష్మీ తేజస్విని దంపతుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఎల్వి ఆర్ హాస్పిటల్ సేవలును ప్రశంసించారు. చిన్న కుమారుడు జనరల్ ఎండి డాక్టర్ లక్ష్మణ్ సాయి, చర్మవ్యాధుల డాక్టర్ ప్రత్యూష దంపతులు 24 గంటలు అందుబాటులో ఉండి జనరల్,ఎమర్జెన్సీ,చర్మవ్యాధుల సమస్యలకు వైద్య సేవలు అందించి అతి కొద్ది సమయంలో అందరి ప్రశంసలు పొందారని అభినందించారు. అధునాతన టెక్నాలజీ పరికరాలతో, పరిశుభ్రంగా, హారతి కర్పూరం పరిమళాల వాసనతో, పేషంట్ల వెంట వచ్చిన వారికి అసౌకర్యము,అనారోగ్యము కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అనుభవం కలిగిన స్టాఫ్ తో వైద్య సేవలు అందిస్తున్నారు . మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ చిన్నపిల్లల వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కందగడ్డల చైతన్య పిల్లల వైద్య విభాగంలో విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన ప్రాంత ప్రజలకు సేవ చేయాలని వనమా వాసు కుటుంబం సత్తుపల్లి చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా పట్టణాల స్థాయిలో తక్కువ ఖర్చులో వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మల్లూరు అంకమరాజు, రఫీ, పర్వత నేని వేణు, వల్లభనేని పవన్, నడ్డి ఆనందరావు, మిద్దె శ్రీను, గండ్ర రఘు,అక్షింతల చంటి,పుచ్చా వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య అర్చక సమైక్య ఏకగ్రీవ ఎన్నిక

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శఠగోపం శ్రీనివాసచార్యులు

వనపర్తి జిల్లా జూలై17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య హైదరాబాద్ జరిగిన సమావేశంలో రాష్ట్ర కమీటీని ప్రకటించడం కోసం రాష్ట్ర అధ్యక్షులు పెరంబుదూరు శ్రీకాంత్ స్వామి,జె ఎస్ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసి శఠగోపం శ్రీనివాసచార్యులు, రాష్ట్ర ముఖ్య సలహాదారుగా మడపతి బుచ్చి లింగం సమన్వయకర్తగా బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా సాయి రాఘవేంద్ర శర్మ, వనపర్తి జిల్లా అధ్యక్షులుగా మున్ననూరు వెంకటయ్య చారి, గద్వాల జిల్లా అధ్యక్షులుగా తిరునగరి నరేంద్ర చార్యులు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా దుర్గి శ్రీకాంత్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అనంతరం వివిధ జిల్లా అధ్యక్షులు ఆయ ఆయా నియోజకవర్గాలు, మండలాలలో కమీటీలను వేయాలని తీర్మానించుకున్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల నిర్వహణలో భాగంగా ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం యొక్క బాధ్యతతో వారి ఆర్థిక ఇతరత్రా సౌకర్యాలు కల్పించడం కోసం ప్రతి గ్రామం నుండి సభ్యులు కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య సలహాదారు మడపతి బుచ్చిలింగం కోరారు.

# పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### - 2వ వార్డులో మార్నింగ్ వాక్ చేసి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా జూలై 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ అంటేనే వెనకబడిన ప్రాంతాలు, గల్లీల అభివృద్ధిని కోరుకునేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగక్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు.గతంలో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, దాదాపు లక్ష యాభై వేల ప్రైవేటు ఉద్యోగాల నియామకాలు చేశామని, ఒక ప్రణాళికబద్ధంగా నియామకాలు చేయడం వల్ల



ఒక్క పొరపాటు కూడా జరగలేదని అన్నారు. పైరవీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తావు లేదన్నారు. మార్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం అని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అసత్యపు ప్రచారాలు చేయడం సరికాదు



జన్నారం, జూలై 17 (విజన్ ఆంధ్ర) : ఎమ్మెల్యే పై సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జన్నారం మం డల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ అన్నారు.ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప టేల్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచా రాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారంరోజున ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యం లో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పై అసత్యపు ప్రచారాలు చేయడం సరికాద ని ఆయన అన్నారు. డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యవ హారంలో అనవసరంగా కొందరు పని గట్టుకుని ఎమ్మెల్యే పై అదేవిధంగా వెడ్మ ఫౌండేషన్ పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెడుతూ ఎమ్మెల్యే ను బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని, డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఎటు వంటి సంబంధం లేదని, కావాలనే కొందరు సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పార్టీ ప్రధాన కార్య దర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, సుధాకర్ నాయక్, మచ్చ శంకరయ్య, దుమల్ల రమేష్, నందు నాయ క్,మామిడిపెల్లి ఇందయ్య ,షాకీర్ అలీ ,రాకేష్ తది తరులు పాల్గొన్నారు.

# మల్లూరు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, జూలై17 (విజన్ ఆంధ్ర)సీనియర్ జర్నలిస్టు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మల్లూరు మోహన్ ల తండ్రి మల్లూరు వెంకట సత్యనారాయణ ఈ నెల 09 న అనారోగ్యంతో మరణించిన విషయం విదితమే.అట్టి విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత సండ్ర వెంకట వీరయ్య గురువారం సత్తుపల్లి పట్టణంలోని విద్యానగర్ రోడ్డు లో గల మల్లూరు నివాస గృహంలో చంద్రశేఖర్,మోహన్ రావు లను వారి తల్లి పద్మావతి ను పరామర్శించారు.మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మనోధైర్యాన్ని కల్పించారు.ముందుగా ఏం.వి.ఎస్.ఎన్. చిత్ర పటానికి పూలమాల,పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో: మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు,సత్తుపల్లి మాజీ పురపాలక సంఘం అధ్యక్షులు కూసంపూడి మహేష్, మల్లూరు అంకంరాజు,మిద్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్ల మహేందర్ సింగర్

నిజామాబాద్ జులై17:(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన నల్ల మహేందర్ ను నియమిస్తున్నట్లు బి చెన్నయ్య సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం హైదరాబాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి నియామకం ఈనెల 14వ తేదీ నుండి అమలులోకి వస్తుందని, ఎస్సీ ఎస్టీ బీసీల




సమస్యలపై రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై మహేందర్ కృషి చేస్తాడని తెలిపారు. తనపై నమ్మకంతో తనకు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన చెన్నయ్య కి రాష్ట్ర సంఘానికి రుణపడి ఉంటానని, తనకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా కష్టపడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు




## బాహుబలి, మగధీర చిత్రాలు కాదు..

# ఆ మూవీనే నా కెరీర్‌లో బెస్ట్ చిత్రం అన్న రాజమౌళి



అగ్ర దర్శకుడు రాజమౌళి తీసిన చిత్రాలలో ఒక్కటంటే ఒక్క మూవీ కూడా బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ కాలేదు. ఆయన తీసిన బాహుబలి చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మూవీ తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలు దాటించింది. అయితే ఇంత ప్రభంజనం సృష్టించిన బాహుబలి ఫ్రాంచైజ్ చిత్రాలు కూడా తన కెరీర్‌లో బెస్ట్ చిత్రాలు కాదంటూ పెద్ద బాంబ్ పేల్చాడు జక్కన్న.ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'జూనియర్'. ఈ సినిమా జూలై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. ఈవెంట్‌లో యాంకర్ సుమ అడిగిన ప్రశ్నలకు స్పందించిన రాజమౌళి, తన కెరీర్‌లో ఆయనకు అత్యంత ప్రీతిపాత్రమైన సినిమా 'ఈగ' అని చెప్పారు. RRR షూటింగ్ సమయంలో 'స్టూడెంట్ నెం. 1' లొకేషన్స్‌కు వెళ్లినప్పుడు జూనియర్ ఎన్టీఆర్‌తో ఒక పాత ఫోటోను రీ క్రియేట్ చేసుకున్నట్టు పేర్కొన్నాడు. "సింహాద్రి తర్వాత మాస్ సినిమాలే తీయాలని అందరూ భావించారు. కానీ 'సై'తో ఆ అంచనాలన్నీ బ్రేక్ చేసి, యూత్‌ఫుల్ సినిమా తీసాం. నచ్చిన కథకు తగ్గట్టుగా సినిమాలు తీయొచ్చని అర్థమైంది అని తెలిపారు. ఇక సాయి కొర్రపాటి మొదట ఈ సినిమాని చిన్న సినిమాగా ప్రారంభించారు. కానీ కాస్టింగ్ చూస్తే -శ్రీలీల, జెనీలియా, రవిచంద్రన్.. ఇలా ఒక్కొక్కరు చేరుతూ సినిమా స్థాయి పెరిగింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ, పీటర్ హెయిన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ ఇవన్నీ కలవడంతో ఇది పెద్ద సినిమాగా మారింది అని రాజమౌళి చెప్పారు. 'వైరల్ వయ్యారి' పాట గురించి మాట్లాడుతూ.. ఈ పాట ఎంత క్రేజ్ తెచ్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇది సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది అని అన్నారు. ఇక జెనీలియా ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా సేమ్ బ్యూటీ, సేమ్ గ్రేస్. ఈ సినిమాలో కొత్త జెన్నీని చూస్తారని సెంథిల్ ప్రామిస్ చేసారు. దాని కోసం నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అని రాజమౌళి అన్నారు. అలానే దేవి శ్రీ ప్రసాద్‌తో పాటు చిత్ర బృందంపై కూడా రాజమౌళి ప్రశంసలు కురిపించారు.

# వైరల్ వయ్యారి పాటకి ఈ బామ్మ వేసిన స్టెప్పులు



దేవి శ్రీ సంగీత సారథ్యంలో రూపొందిన పాటలు జనాల్లోకి ఇట్టే చేరతాయి. ఆయన సంగీతం అందించిన తాజా చిత్రం జూనియర్. పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రజనీ కొర్రపాటి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా నటించింది. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానున్న ఈ చిత్రం బుధవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ జరుపుకుంది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై బిగ్ టికెట్‌ను ఆవిష్కరించారు. ఇక ఈ సినిమాలోని "వైరల్ వయ్యారి నేనే.. వయసొచ్చిన అణుబాంబును" అనే సాంగ్ ఎంత వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్, ప్రతి సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌లో ఈ పాటకు సంబంధించిన స్టెప్పులు, డ్యాన్స్ వీడియోలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. చిన్న పిల్లల నుండి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరు కూడా ఈ పాటకి కాలు కదుపుతూ అదరగొడుతున్నారు. తాజాగా ఓ వృద్ధురాలు ఈ పాటకి ఎనర్జిటిక్‌గా స్టెప్పులు వేసి అదరగొట్టింది. ఇప్పుడు ఈమెకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. వృద్ధురాలి జోష్ చూసిన ప్రముఖ యాంకర్ సుమ కూడా ఆమెతో కలిసి స్టేజ్ మీద స్టెప్పులేశారు. 'జూనియర్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఇది చోటు చేసుకోగా, ప్రతి ఒక్కరు ఫుల్ ఎంజాయ్ చేశారు. అయితే ఈ బామ్మ మరెవరో కాదు. బామ్మ పాత్రలతో ప్రేక్షకుల మనసు దోచిన మణి .నెటిజన్లు "బామ్మ ఎనర్జీ వేరే లెవెల్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక జూనియర్ చిత్రం విషయానికి వస్తే.. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, ట్రైలర్, పాటలు సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతున్నాయి. ముఖ్యంగా 'వైరల్ వయ్యారి' సాంగ్ ఫుల్ ఎనర్జీతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. శ్రీలీల స్టెప్పులకు యూత్ ఫిదా అవుతున్నారు. ఈ సాంగ్ మూవీపై భారీ అంచనాలు పెంచింది.

# పవర్ స్టార్ తో సినిమా.. నిధి బిగ్ స్టేట్మెంట్..!



ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ఆడియన్స్ కి దగ్గరైన నిధి అగర్వాల్ ఆ తర్వాత సరైన ఛాన్స్ లు అందుకోలేదు. ఐతే కోలీవుడ్ లో ఆఫర్లతో బిజీ అయిన అమ్మడు అక్కడ బిజీ హీరోయిన్ అయ్యింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించింది. ఈ నెల 24న ఆ సినిమా రిలీజ్ అవుతుంది. సినిమా ప్రమోషన్స్ జోరందుకోగా సినిమాకు పనిచేసిన నిధి తన అనుభవాలను పంచుకున్నారు.ముఖ్యంగా పవర్ స్టార్ గురించి ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు పవన్ కళ్యాణ్ గారితో పనిచేసే ఛాన్స్ రావడం లక్కీ అంటున్న నిధి ఎంత స్టార్డం, ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్నా చాలా సింపుల్ గా ఉంటారని అన్నారు. అంతేకాదు పవన్ కళ్యాణ్ గారి సినిమా అంటే ఎక్కువమందికి రీచ్ అవుతుంది. అందుకే వేరే వంద సినిమాలు చేసినా ఒకటే.. పవన్ కళ్యాణ్ గారితో ఒక సినిమా చేసినా ఒకటే అని అన్నారు నిధి అగర్వాల్ఆయనతో సినిమా చేస్తున్నంతసేపు ఎంతో నేర్చుకున్నానని.. సాహిత్యం మీద పవన్ గారికి మంచి పట్టు ఉందని.. ఆయన ఎంతో నాలెడ్జ్ పర్సన్ అని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చారు. ఐతే లక్కీగా అమ్మడు ఒకేసారి పవన్, ప్రభాస్ లతో నటించే అవకాశం దక్కించుకున్నారు. రాజా సాబ్ సినిమాలో కూడా నిధి అగర్వాల్ యాక్ట్ చేసింది. ఐతే రాజా సాబ్ కూడా మంచి సినిమా అంటున్నారు నిధిఅంతేకాదు పవన్ కళ్యాణ్, ప్రభాస్ గురించి చెబుతూ వాళ్లు ఎంత పెద్ద స్టార్స్ అయినా కూడా చాలా హంబుల్ గా ఉంటారని అన్నారు. పవన్ కళ్యాణ్ గారు గొప్ప నటుడు.. పాత్రలో ఆయన ఈజీగా ఒదిగిపోతారు అన్న నిధి.. ప్రభాస్ చాలా మంచి మనిషి ఆయన నిజంగానే డార్లింగ్ అంటూ చెప్పుకొచ్చారు.ఆయనతో సినిమా వేరే సినిమాలు వంద ఒక్కటే అన్నది పవర్ స్టార్ మీద ఉన్న అభిమానంతో నిధి ఇచ్చిన స్టేట్మెంట్.. దీన్ని మరో విధంగా తీసుకోవాల్సిన అవసరం లేదు.

# వెన్నెల వలదను కలువవు నువ్వు..



దక్షిణాదితో పాటు హిందీ చిత్రసీమలో కూడా భారీ విజయాలకు చిరునామాగా మారింది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. గత మూడేళ్లుగా ఈ భామ తారాపథంలో దూసుకుపోతున్నది. రష్మిక మందన్న నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. గీతా ఆర్ట్స్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మిస్తున్నారు. దీక్షిత్‌శెట్టి కథానాయకుడు. హృద్యమైన ప్రేమకథగా రూపొందిస్తున్న ఈ సినిమా నుంచి 'నదివే..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాటకు స్వరాల్ని అందించడంతో పాటు స్వయంగా ఆలపించారు. రాకేందుమౌళి గీత రచన చేశారు. ' 'నదివే నువ్వు నదివే, నీ మార్పే రానుంది వినవే, నదివే నువ్వు నదివే, నీకే నువ్వియ్యాలి విలువే, సిలువ బరువేమోయక, సులువు భవితే లేదుగా, వెన్నెల వలదను కలువవు నువ్వు కావా, కాలేవా..' అంటూ హృద్యమైన భావాలతో సాగిందీ పాట. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుందని, త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సమర్పణ: అల్లు అరవింద్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, రచన-దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.

# సినిమా క్రియేటివిటీకి సంకెళ్లు..

### సెన్సార్ బోర్డుపై అనురాగ్ కశ్యప్ అసంతృప్తి




సెన్సార్ బోర్డు ఫిల్మ్ సర్టిఫికేషన్ విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్ నటి శ్రేయా ధన్వంతరితో పాటు టాలీవుడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తదితర సినీ ప్రముఖులు సెన్సార్ తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు గుప్పించారు. తాజాగా బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ భారత సెన్సార్ బోర్డు ఆగ్రహం వ్యక్తంచేశారు. మలయాళం నుంచి వస్తున్న 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తుండగా.. సురేష్ గోపి కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర పేరు జానకి అని ఉండడం వలన అది దేవత సీతకి మరోపేరు అని ఆ పేరుని తొలగించాలని సెన్సార్ బోర్డు కోరింది. దీంతో ఈ విషయంపై పలువురు సెన్సార్ బోర్డును తప్పుబడుతూ విమర్శలు గుప్పించారు. అయితే తాజాగా వివాదంపై అనురాగ్ మాట్లాడుతూ.. కథలు రాసేటప్పుడే పాత్రలకు పురాణాల్లోని పేర్లు ఉపయోగించవద్దనడం విచిత్రంగా ఉంది. దీని గురించి మనం ఆలోచించాలి. ఎందుకంటే బతికున్న వ్యక్తుల పేర్లను పాత్రలకు ఎలాగో పెట్టలేము. ఇంకా అక్కడ ఏమి మిగిలి ఉంది. మన పాత్రలను XYZ, 123, ABC అని పిలవాలా? అని అనురాగ్ ప్రశ్నించారు. పాత్రలకు ఇంటిపేర్లు, డార్క్ షేడ్స్, నెగిటివ్ షేడ్స్ ఉన్న కూడా సమస్యేనని అవి కేవలం ఎటువంటి తప్పు చేయకుండా తెల్లగా ఉండాలని సెన్సార్ కోరుకుంటుదని.. ఇలాంటి సమస్యల కారణంగానే చాలా సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాకుంగా ఆగిపోతున్నాయని అనురాగ్ ఆవేదన వ్యక్తం చేశాడు. నైతిక పాఠాలు నేర్పడానికి రూపొందించిన సినిమాలు నిజంగా సమాజాన్ని మార్చలేవని.. నిజాయితీగా కథ చెప్పడం చాలా ముఖ్యమని అనురాగ్ అభిప్రాయపడ్డారు. అయితే ప్రస్తుతం అలాంటి సినిమాలు రావట్లేదని అనురాగ్ తెలిపాడు. సెన్సార్ బోర్డులో ఉన్న భాషా అడ్డంకులను కూడా అనురాగ్ కశ్యప్ ఎత్తి చూపారు. బోర్డులో ఉన్న చాలా మంది అధికారులకు హిందీ అర్థం కాదు. దీనికి ఉదాహరణ తన మొదటి చిత్రం 'సత్య' ఈ సినిమాలో ఒక పదానికి బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే డిక్షనరీ ప్రకారం ఆ పదానికి అర్థం "తెలివితక్కువ" లేదా "బెవాకూఫ్" అని వస్తుంది. దీనికే మరే అర్థం లేదు. కానీ సెన్సార్ బోర్డు మహారాష్ట్రలో ఉండడం, అక్కడ కూర్చున్నవారు హిందీ మాట్లాడేవారు కాకపోవడం వల్ల, ఆ పదం యొక్క ఉచ్చారణ, ధ్వని ఆధారంగా వారు దానిని తప్పుగా అర్థం చేసుకున్నారని కశ్యప్ తెలిపారు. దీంతో నేను వారికి డిక్షనరీ తీసుకువెళ్లి చూపించాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు ఫోన్‌లను కూడా లోపలికి అనుమతించడం లేదంటూ అనురాగ్ ఆవేదన వ్యక్తం చేశాడు.

# సత్యజిత్ రే పూర్వీకుల ఇంటి విషయంలో వెనక్కి తగ్గిన బంగ్లాదేశ్..!




ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సత్యజిత్ రే పూర్వీకుల ఇంటి కూల్చివేతను బంగ్లాదేశ్ ప్రభుత్వం నిలిపివేసింది. మైమెన్‌సింగ్‌లో ఉన్న ఆ ఇంటిని రెనొవేషన్ కోసం కమిటీని ఏర్పాటు చేసింది. భారత ప్రభుత్వం ఆయన ఇంటిని కూల్చివేయొద్దని.. ఈ విషయంలో పునరాలోచన చేయాలని కోరింది. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకున్నది. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం సత్యజిత్ రే ఇంటి కూల్చివేతను ఖండించారు. ఈ ఇంట్లో సత్యజిత్ రే తాత ఉపేంద్ర కిశోర్ రే చాలాకాలం నివసించారు. ఉపేంద్ర కిశోర్ రే ప్రముఖ సాహిత్యకారుడు. ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం సత్యజిత్ రే పూర్వీకుల ఇంటిని కూల్చబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం నిర్ణయం గురించి విని చాలా బాధపడ్డామని.. ఈ ఆస్తి బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చెందింది. ప్రస్తుతం చాలా దారుణమైన స్థితిలో ఉంది. బెంగాలీ సాంస్కృతిక పునరుజ్జీవానికి చిహ్నంగా ఉంది. ఈ భవనం ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని కూల్చివేతపై పునరాలోచన చేయాలి. ఈ విషయంలో అవసరమైన సహాయం చేసేందుకు భారత ప్రభుత్వం సిద్ధం ఉంది' అని పేర్కొంది. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఈ వారసత్వ కట్టడాన్ని కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై శ్రద్ధ వహించాలని కేంద్రానికి సూచించారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కృషి

## – రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్



నర్సాపూర్, జులై 17:(విజన్ ఆంధ్ర విజన్ ప్రతినిధి) మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. గురువారంనాడు నర్సాపూర్ లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి , అదనపు కలెక్టర్ నగేష్, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి గారి శ్రీనివాసరావు ఇతర మండలాలను తాసిల్దారులు, మహిళా సంఘ సభ్యులతో , కలసి మంత్రివర్యులు పాల్గొన్నారు. ముందుగా 183.75 లక్షలు అంచనా వ్యయంతోమెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని పిడిబ్బుడి రోడ్డు నుండి హకీంపేట వరకు బిటి రోడ్డు, రూ. 169.50 లక్షలు అంచనా వేయడంతో .%బి% రోడ్డు నుండి నాగసాన్‌పల్లి గ్రామం (మసాయిపేట మండలం) వరకు %బిటి% రోడ్డు.అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి సంబరాల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేం ద్రాలు, ఆర్టీసి బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్తు రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘా ల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యంగా మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు రూ.51.77లక్షల రూపాయలు ప్రమాద భీమా, రుణ భీమా రూ.22 లక్షలు, బ్యాంకు లింకేజీ రూ. 47 కోట్ల 06 లక్షలు, వడ్డీ లేని రుణాలు రూ.05 కోట్ల 36 లక్షలు, కళ్యాణ్ లక్ష్మీ, షాది ముబారక్ 3,కోట్ల 1, లక్ష 36 వేల, పంపిణీ చేసిన అనంతరం నర్సాపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాల నూతన రేషన్ కార్డులు నియోజకవర్గంలో ఇప్పటివరకు నియోజకవర్గంలో ఇప్పటివరకు 2508 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు 1,0500 మందిని అదనంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేసి మొత్తం 13008 నూతన రేషన్ కార్డులు సభా వేదిక ద్వారా లబ్ధిదారులకు అందించామన్నారు. గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం మహిళలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. అవసరాన్ని బట్టి రుణాలు, వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యాపార వేత్తలుగా తయారు చేయనున్నట్లు తెలిపారు. మీ శక్తి, యుక్తికి వాణిజ్య, వ్యా వార, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా క్యాంటీన్లు, వడ్డీలేని రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్స్ కుట్టు పనులతో పాటు మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మహిళా సాధికారితకు టీం వర్క్ పని చేయాలనికలెక్టర్ పిలుపునిచ్చారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ల ద్వారా కిశోర్ బాలికల పథకం కొనుగోలు కేంద్రాలు ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్, సోలార్ ప్యానల్స్, పెట్రోల్ బంక్ ల వంటి పథకాలు మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు .జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని వడ్డీ లేని రుణాలు ,బ్యాంకు లింకేజీ, సబ్సిడీ ద్వారా రుణాలు అందించడం జరిగిందని స్వయం సహాయక సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో , రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు పాఠశాలలకు ఎల్ ఈడి టీవీలు



జన్నారం, జులై 17 (విజన్ ఆంధ్ర) : దిక్సూచి ఫౌం డేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాల కు ఎల్ ఈడి టీవీలను అందజేశారు. దిక్సూచి ఫౌం డేషన్ వ్యవస్థాపకులు జన్నారం మండలానికి చెం దిన భూమల రంజిత్ అమెరికాలో స్థిరపడి తన పిల్లలు అక్కడ అభ్యసిస్తున్న నాణ్యమైన విద్యను ఇక్కడి విద్యార్థులకు సైతం అందివ్వాలన్న ఉద్దే శ్యంతో అక్కడి వాలింటర్ల ద్వారా ఆన్ లైన్ లో విద్యార్థులకు విద్య బోధన అందించడానికి ఆయన మండలంలోని పొనకల్, కిష్టాపూర్, అక్కపెల్లిగూడ చెరుకుగూ డెం, కామన్ పెల్లి, రేచ్చగూడ గ్రామాల ఉన్న ప్రభుత్వ పాఠశాల లను దత్తత తీసుకుని గు రువారంరోజున తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా పా ఠశాలలకు ఎల్ ఈడి టీవీలను అందజేశారు.ఈ కా ర్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల తహసీ ల్దార్ రాజమనోహర్ రెడ్డి, మండల విద్యాధికారి వి జయ్ కుమార్, కిష్టాపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గంద రాజన్నలు పాల్గొని వారు మాట్లాడుతూ రంజిత్ తన పిల్లలు అమెరికాలో అభ్యసిస్తు న్న విద్య మన దగ్గర ఉన్న విద్యార్థులకు కూడా అ టువంటి విద్య ఉండాలనే పట్టుదల, కృషితో అమె రికా నుండి వాలింటర్ల ద్వారా ఆన్ క్లాసులు బోధిం చడానికి ఎల్ ఈడి టీవీలను అందించడం గర్వం చదగ్గ విషయమని దిక్సూచి ఫౌండేషన్ కు ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బందారు మారుతి రాజు, నర్సింహులు, జక్కు రమేష్ ,అంకం మహేష్,గాజుల దేవేందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిత

**పాఠశాలలే పేదల తలరాతలు మార్చేది**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**హాజిపల్లి గ్రామంలో విద్యార్థులకు నోటు**

**పుస్తకాలు, షూలు పంపిణీ**

**భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు, పోలీసులు, టీచర్లు**

**అవుతామని విష్ణువర్ధన్ రెడ్డికి మాటిచ్చిన విద్యార్థులు**



రంగారెడ్డి బ్యూరో, జూలై 17(విజన్ ఆంధ్ర): ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, షూలు, టై-బెల్టులు, బోర్డులు అందజేశారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, చదువుతోనే పేదల తలరాతలు మారుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి నరేంద్ర మోడీ గారు విద్యాభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు, టీచర్లు, పోలీసులు అయ్యి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారికి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్, ఉపాధ్యాయినిలు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ స్వాతి, నాయకులు ఇస్నాతి గంగాధర్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, రాజు నాయక్, సింగారం ప్రశాంత్, ఇస్నాతి ధరణిధర్, కటికే నవీన్, సింగారం రఘు, మహేశ్వరం నరసింహులు, కొండయ్యోల రాజు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ప్రతిభ చాటాలి


## – రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా



నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 17,(విజన్ ఆంధ్ర): తెలంగాణ విద్యార్థులు దేశంలోనే కాదు ప్రపంచ స్థాయిలో ప్రతిభ చాటాలని రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష అదేనని, అందుకే విద్యా శాఖపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారని, విద్యాశాఖలో కొత్త కొత్త పథకాలు, కార్యక్రమాలను ముందుగా తన సొంత నియోజక వర్గమైన కొడంగల్ లో అమలు చేస్తున్నారని,అందులో భాగంగానే సీఎం అల్పాహారం పథకాన్ని కొడంగల్ నియోజక వర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నారని,వాటి ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా అంతటా అమలు చేసేలా కార్యచరణ ను రూపొందించే అవకాశం ఉందని ఆమె తెలిపారు.విద్యా శాఖ కార్యక్రమాల అమలు తీరు తెన్నుల పరిశీలన నిమిత్తం వచ్చిన యోగితా రాణా గురువారం కొడంగల్ నియోజకవర్గంలోని గుండుమల్ మోడల్ స్కూల్/కళాశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆ స్కూల్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని ఆమె పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దని,ఇలాంటి సమావేశాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల చదువు,పాఠశాలలో వసతి సౌకర్యాల గురించి తెలుసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని వారానికొకసారి పరిశీలించాలన్నారు.ప్రభుత్వ పాఠశాల అంటే ఒక కుటుంబం అన్నారు.మన బడి అనే భావన ఉండాలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆమె తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రులు గొడవ పడుతుంటే ఆ విద్యార్థికి పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంత మంచిగా చదువు చెప్పినా... అర్థం కాదని, అలాగే ఇంట్లో తల్లిదండ్రులు మంచిగా ఉండి బడిలో ఉపాధ్యాయుల బోధన సరిగ్గా లేకపోతే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని,ఇంట్లో తల్లిదండ్రులు,బడిలో ఉపాధ్యాయులు ఎవరికి వారు తమ బాధ్యతలు గుర్తిస్తే చదువుపై విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు.విద్యార్థులు చక్కగా చదువుకోవాలంటే తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల తో పాటు వారి ఆరోగ్యం కూడా బాగుండాలని అందుకే సీఎం ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని అమలు చేయిస్తున్నారని,దీనివల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రస్తుతం విద్యా శాఖ ప్రాథమిక పాఠశాలలలో ఏ ఎక్స్ఎల్ -ఏ 1 ల్యాబ్ పెడితే తల్లిదండ్రులు పోటీ పడి మరీ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారని చెప్పారు. ఇప్పుడున్న ఏ ఎక్స్ఎల్ -ఏ 1 ల్యాబ్ లే కాకుండా త్వరలో కంప్యూటర్లతో పాటు ఆర్టిఫిషియల్ పాఠశాలలను చేయబోతున్నట్లు ఆమె పేర్కొన్నారు.అలాగే ఉన్నత పాఠశాలల్లో సైన్స్ గణితం, ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా ద్వారా అన్ని టెస్ట్ పేపర్లు స్క్రీన్ మీద కనిపిస్తాయన్నారు.సెల్ ఫోన్లలో కూడా ఖాన్ అకాడమీని చూడవచ్చాన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్లు ఇచ్చి దగ్గరుండి పరిశీలించాలన్నారు.ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని,మంచిగా చదవాలని కోరుకుంటారని చెప్పారు.అదే ప్రైవేటు కు వెళ్తే 50 నుంచి లక్ష పెట్టి కోచింగ్ తీసుకోవాల్సి వస్తుందని, కానీ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుంటే డబ్బులు అవసరం లేదన్నారు. తెలంగాణ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థులు తలచుకుంటే సాధించనిది అంటూ ఏదీ లేదన్నారు.ఈ సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులు మూడు నెలల్లో గుండుమల్ మోడల్ స్కూల్ లో మార్పు చూపించాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. గత 6 నెలల క్రితం సీఎం బ్రేక్ ఫాస్ట్ ప్రోగ్రాం కొడంగల్ నియోజక వర్గంలో ప్రారంభమైందని,అందుకే ఇక్కడి గుండుమల్ మోడల్ స్కూల్ లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.విద్యార్థులకు న్యూట్రీషియన్ తో కూడిన ఆహారం ఇవ్వాలని సీఎం ఈ కార్యక్రమం చేయిస్తున్నార న్నారు. ఎడ్యుకేషన్ సెట్ కావాలంటే ముందుగా విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. నియోజక వర్గంలోని ప్రతీ పాఠశాలకు కంప్యూటర్లు ఇచ్చామని చెప్పారు. జిల్లాలోని గుండుమల్ మోడల్ స్కూల్ లో ఎన్ రోల్ మెంట్ పెరిగినా,ధన్వాడ మోడల్ స్కూల్ లో ఆశించిన స్థాయిలో పెరగ లేదన్నారు. పీఎం శ్రీ కింద ఎంపికైన గుండుమల్ మోడల్ స్కూల్ కి కేంద్రం,రాష్ట్రం నుంచి చాలా నిధులు వస్తాయన్నారు. ఇప్పటికే కడ నుంచి 60 లక్షల ప్రత్యేక నిధులు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నెకోలస్ మాట్లాడుతూ చాలా మోడల్ స్కూల్ లలో రెగ్యులర్ స్టాఫ్ ఉన్నారని,కానీ పదో తరగతి ఫలితాలలో 85 శాతం ఉత్తీర్ణత మాత్రమే ఉంటుందని,కానీ కస్తూర్బా పాఠశాలలలో కాంట్రాక్టు ఉపాధ్యాయులే ఉన్నా అక్కడ 99 శాతం ఫలితాలు ఉంటున్నాయని చెప్పారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఇంకా ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఫలితాల మెరుగుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఖాన్ అకాడమీ పదో తరగతి విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉందని అభిప్రాయపడ్డారు.మోడల్ స్కూల్ లలో ఎంసెట్,నీట్ కోచింగ్ కూడా ఇస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే మరికొన్ని కంప్యూటర్లు కూడా ఇస్తామన్నారు.అనంతరం కలెక్టర్,కడ అధికారి తో కలిసి యోగితా రాణా ఆ మోడల్ స్కూల్ మొత్తం కలియ తిరిగారు.విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.భోజనం బాగుంటుందా అని వారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని బయాలజీ ల్యాబ్,కంప్యూటర్ గది, ఇంగ్లీష్ ల్యాబ్,లైబ్రరీ, బ్యూటీషన్ ట్రైనర్ గది, లైబ్రరీ,మరుగుదొడ్లు,పాఠశాల పరిసరాలను చూసి అపరిశుభ్రతపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రిన్సిపల్ పై అసహనం వ్యక్తం చేశారు.పనితీరు మార్చుకోవాలని సున్నితంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు వెంకట నరసమ్మ,మదన్,ఆర్జెడి విజయలక్ష్మి,రాష్ట్ర విద్యాశాఖ జి సి డి ఓ శిరీష,డిఇఓ గోవిందరాజులు,జి సి డి ఓ నర్మద,విద్యా శాఖ అధికారులు విద్యా సాగర్, శ్రీనివాస్,యాదయ్య శెట్టి, తహసీల్దార్ మహేష్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి ఒక్క దేవాలయం డాక్టర్ల దేవుళ్ళు


## వ్యవసాయ సలహాదారు



బాన్సువాడ జులై 17 (విజన్ ఆంధ్ర). ఆసుపత్రి ఒక దేవాలయం లాంటిదని అందులో వైద్యులు దేవుళ్ళని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం స్పష్టం చేశారు. బాన్సువాడ పట్టణ కేంద్రం లోని ఏరియా ఆసుపత్రి, మాత శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్వహణ, పనితీరు పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు, ఆసుపత్రి అడ్వైసరి కమిటీ అధ్యక్షులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ. బాన్సువాడ లో 1997 సంవత్సరంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించుకున్నాం అని తెలిపారు. ఆస్పత్రి నిర్మించుకున్న తర్వాత ప్రత్యేక శ్రమతో ఆస్పత్రికి మంచి పేరు వచ్చింది, కాలక్రమేన అవసరాల నిమిత్తం వందపడకల మాత శిశు సంక్షేమ ఆసుపత్రి కూడా నిర్మించుకున్నాం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మాత శిశు సంక్షేమ ఆసుపత్రికి మంచి పేరు వచ్చింది, అవార్డులు వచ్చాయి అని గుర్తు చేశారు. ఆసుపత్రిలోని సేవల విషయంలో డెలివరీ, ఆపరేషన్, ట్రీట్మెంట్ విషయంలో కానీ వేరే ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల తో పోలిస్తే మాత శిశు సంక్షేమ ఆసుపత్రి గాని ఏరియా ఆసుపత్రి వైద్యులు సిబ్బంది అద్భుతమైన సేవలందిస్తున్నారు, అని కొని ఆడారు. మేము మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అంతేకానీ రోగుల కష్టాల్ని బాధలను తీర్చేది వైద్యులే ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ విజయలక్ష్మి సుదీర్ఘ అనుభవం గల వ్యక్తి కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో పని చేసిన అనుభవం కల వైద్యురాలు, అలాంటి డాక్టర్ విజయలక్ష్మి నాయకత్వంలో వైద్యులు గాని సిబ్బంది గానీ బాగా పని చేస్తున్నారు అని కితాబ్ ఇచ్చారు. ఇంత పెద్ద ఆసుపత్రికి చిన్న చిన్న ఇబ్బందులు రావడం సహజం, అలాంటి ఇబ్బందులను ఎలా అధిగమించాలని చర్చించుకున్నాం అని పేర్కొన్నారు. ఇది వరకు సూపరిండెంట్ గా పని చేసిన డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో బాన్సువాడ ఆస్పత్రికి ఎన్నో అవార్డులు వచ్చాయి అని వివరించారు. అడ్వైజరి కమిటీ సభ్యులు లేవనెత్తిన సమస్య అంబులెన్స్ కొరత ఉందని దానికి సంబంధించి కమిషనర్‌తో మాట్లాడాను సానుకూలంగా స్పందించారు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నా సొంత ఖర్చులు 22 లక్షల రూపాయల తో ఒక అంబులెన్స్ ఇప్పించాను, ప్రైవేట్ అంబులెన్స్ బెడద పోవాలంటే ఇంకొక అంబులెన్స్ అవసరం ఉంది, అడ్వైజరి సభ్యులు సలహా మేరకు ఇంకొక అంబులెన్స్ తెప్పించుకుంటున్నాం తెలిపారు. ఈ ఆస్పత్రి చాలా పెద్దది, అన్ని ఎం సి హెచ్, ఏరియా ఆసుపత్రి దయాలసిస్తో కలిపితే 230 పడకల ఆసుపత్రి ఇంత పెద్ద ఆసుపత్రికి ఒక ఔట్ పోస్టు పెట్టించ మని కమిటీ సభ్యులు అడిగినదానికి జిల్ల ఎస్పీ కి మాట్లాడ గా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ ఆస్పత్రిలో డయాలసిస్ కూడా అందుబాటులో ఉంది వారంలో మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటున్నారు, గత ఆరు నెలలలో ఆసుపత్రిలో 348 ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు జరిగాయి, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ మన ఆసుపత్రిలో అందుబాటులో ఉంది, అత్యవసర పరిస్థితిలో ప్రాణాలు కాపాడేది ఎమ్మెల్యేలు, మంత్రులు కాదు డాక్టర్లే ప్రాణాలు కాపాడుతారు అలాంటి డాక్టర్లను గౌరవించుకుందాం అని సూచించారు. ప్రైవేట్ అంబులెన్స్ల సమస్య పోలీసు వారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీమతి విజయలక్ష్మి, అడ్వైజర్ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.


# సిద్దిపేట పురిటిగడ్డ గులాబీ జెండా ఎగరేయాలి

## ఎన్నికల్లో ఏకం కావాలి.. కాంగ్రెస్ ను ఖతం చేయాలి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూలై 17 (విజన్ ఆంధ్ర): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కు కర్రు కాల్చి వాత పెట్టాలి.. – ఎన్నికలకు సిద్ధం కావాలి– సిద్దిపేట అర్బన్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో బి ఆర్ ఎస్ నేతలు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పాలని బి ఆర్ ఎస్ నేతలు పిలుపునిచ్చారు.. సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో సిద్దిపేట అర్బన్ మండల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతు.. 19నెలల కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట అభివృద్ధి వెనక బాటుకు గురైందన్నారు.. దీనికి కారణం కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు.. సిద్దిపేట గులాబీ జెండాను పురుడు పోసుకుందని హరీష్ రావు గారు చేసిన అభివృద్ధి కృషి తో ఎన్నో దేశ రాష్ట్ర స్థాయి అవార్డు లు తెచ్చుకొని దేశానికె సిద్దిపేట ఆదర్శం గా నిలిచిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ని కనుమరుగు చేసిందని చెప్పారు..అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారంటీ లని చెప్పి 420హామీలు అని చెప్పి కాంగ్రెస్ ప్రజల్లో 420 చీటింగ్ కాంగ్రెస్ గా చరిత్ర ఎక్కిందన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని.. కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టె రోజులు దగ్గరికి వచ్చాయన్నారు. సిద్దిపేట అభివృద్ధి కి వెనక బాటు కు కారణం అయినా కాంగ్రెస్ పార్టీ ని నాయకులను ఎక్కడికక్కడ నిలదీయండన్నారు..19 నెల్లల్లో సిద్దిపేట కు మీరు చేసింది ఏంటో చెప్పాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులపై మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, సీనియర్ నాయకులు బాల్ రంగం, బాల కృష్ణా రెడ్డి, మండల సమన్వయ కర్త లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, కొండం సంపత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లం ఎల్లం, %జుఖుఎం% చైర్మన్ శ్రీనివాస్, రైతు సమన్వయ అధ్యక్షులు జనార్దన్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు, విద్యార్థి, యువజన నాయకులు పార్టీ నేతలు పాల్గొన్నారు..

# రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటించాలి : ఏఎస్ఐ జగదీశ్వర్



గజ్వేల్, 17 జూలై 2025 (విజన్ ఆంధ్ర) : వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలి అని ఏఎస్ఐ జగదీశ్వర్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొడకండ్ల వద్ద వాహనాలను పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కుకునూర్ పల్లి ఏఎస్ఐ జగదీశ్వర్ మాట్లాడుతూ ఎస్ఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు, ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష్ కుమార్, నరేందర్, రాజేష్ పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.